ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003
ఉదయం ★ ★
Regd: A 394

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి

ఎడిటర్: కె. ఆర్. నందగోపాల్

110164

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
క్యాజువల్ 99 అం॥ వరకు
కంటాక్టు కాలం అం॥ 1కి 4-00
(100 అం॥ 12 నెలలు ,, 3-00
కంపెనీలు, టెండరు, కోరు నోటీసులు ,, 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,, 4-00

సంపుటి: 1 సంచిక: 338 :: సికిందరాబాద్, 13-9-1961 బుధవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

పరిశీలకుల నివేదికలపై ఫిర్యాదుల విచారణకు త్రిసభ్యసంఘం

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘంచే నియామకం

హైదరాబాదు చేనేత సంఘంపై కూడా విచారణ జరగాలి

శ్రీ వల్లంరాజు అభిప్రాయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12

శాసనసభలో జరిగిన ఆరోపణల దృష్ట్యా హైదరాబాద్ చేనేత కేంద్ర సహకార సంఘం వ్యవహారాలపై కూడా విచారణ జరపటం అవసరమని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వల్లంరాజు వేడుకున్న విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఆంధ్ర చేనేత కేంద్ర సహకార సంఘం వ్యవహారాలపై విచారణ జరపటానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీ శేషాచారిని నియమించిన సంగతి పాఠకులకు విదితమే.

కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం విషయంలో పాక్షికతాయుతులైన కాంగ్రెస్ వాదులు పత్రికలలో వాదోపవాదాలకు దిగటం తమకు వ్యతిరేకమని శ్రీ వల్లంరాజు అన్నారు.

నర్మదానదిలో పడవ ప్రమాదం

30 మంది మృతి

బ్రోచ్, సెప్టెంబర్ 12

వరదలతో పొంగి పొర్లుతున్న నర్మదానదిలో గోవాలిదివి దగ్గర ఒక పడవ తల్లక్రిందులై 30 మంది మరణించారు.

గోవాలి నుంచి దగ్గరలోని ఒక గ్రామానికి 60 మందితో యీ పడవ ప్రయాణం సాగించింది నటేట యేటి ప్రవాహంలో కొట్టుకొని వస్తున్న ఒక పెద్ద వృక్షాన్ని పడవ ఢీకొని తలక్రిందులైంది. పడవ ప్రయాణీకులలో కొందరు ఆ చెట్టు పట్టుకొని ప్రాణాలు రక్షించుకోగా, 30 మంది మాత్రం నీటిలో మునిగిపోయారు

స్థూలమైన సూత్రాలపై చర్చ అనంతరం సమావేశం 25వ తేదీకి వాయిదా

హైదరాబాద్, సెప్టెంబరు 12

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం నేడు లాంఛనంగా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యం. వల్లంరాజు నివాస గృహంలో రెండు గంటలసేపు సమావేశమైంది. ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విషయమై నిర్ణయం చేయడానికి యీనెల 25 నుంచీ సమావేశం కావడానికి వారు నిర్ణయించారు.

సెప్టెంబరు 25 నుంచీ వాలుగు రోజులపాటు యీ సమావేశం జరుగుతుంది. మళ్లీ తిరిగి వారు అక్టోబరు 2 వ వారంలో సమావేశమవుతారు

అక్టోబరు మధ్యనాటికి అఖిల భారత కాంగ్రెస్ కమిటీకివారు అభ్యర్థుల జాబితాలను సమర్పించవలసి ఉంటుంది.

పరిశీలకుల నివేదికలపై ఫిర్యాదుల విచారణకుగాను శ్రీ వల్లంరాజు, శ్రీ అల్లూరి, శ్రీ బ్రహ్మానందరెడ్డి గార్లతో ఒకసంఘాన్ని నియమించారు

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావు విలేకరులతో మాట్లాడుతూ, అభ్యర్థుల నిర్ణయం విషయంలో స్థూలంగా కొన్ని సూత్రాలను చర్చించామన్నారు.

ఇంకా 18 జిల్లాల పరిశీలకుల నివేదికలు తమకు అందలేదని ఇంతవరకూ జిల్లాలనుంచి మాత్రమే నివేదికలు వచ్చాయనీ, యీ నెల 17 సాయంకాలం 5 గంటలలోగా మిగిలిన నివేదికలను అందచేయాలని పరిశీలకులకు తెలియ చేశామనీ అగడువు తరువాత వచ్చే నివేదికలను పరిశీలించమనీ అన్నారు.

ఎ. ఐ. సి. సి. సూచనలు

ఎ ఐ సి సి చేసిన సూచనల నన్నిటినీ తు చ తప్పకుండా అనుసరించటం సాధ్యం కాదన్నారు 15 శాతం స్థానాలను మహిళలకివ్వాలని ఎ ఐ సి సి. సూచించింది 1100 దరఖాస్తులలోను 64 మంది మాత్రమే మహిళలువారుంటే 45 మందిని పైలెక్కన్ పరిశీలించి నియమించవచ్చు. అయితే వారంతా ఎన్నికల్లో గెలుస్తారనే హామీలేదు ఇలాగే అల్పసంఖ్యాక వర్గ విషయంలోకూడా, అని శ్రీ వెంకట్రావు వివరించారు.

అయితే మహిళలకు, అల్పసంఖ్యాక వర్గాలవారికి తగిన ప్రాతినిధ్యమిస్తామన్నారు.

ఇవాళ్టి సమావేశంలో సభ్యుల మధ్య పూర్వపు సహకార భావం ఉందనీ ఎన్నికల సంఘ సభ్యులలో ఒకరైన శ్రీ అల్లూరి అన్నారు

శ్రీ వల్లంరాజు, శ్రీ సత్యనారాయణ రాజు, శ్రీ బ్రహ్మానందరెడ్డి కలిసి ముందు దరఖాస్తులను పరిశీలిస్తారు తరువాత ఎన్నికల సంఘం తుదినిర్ణయం చేస్తుంది అని శ్రీ అల్లూరి వివరించారు.

త్రిసభ్య సంఘం

అయితే, యీ త్రిసభ్య సంఘం ఎన్నికల సంఘం పనిని మలుపు చేసేందుకే ఏర్పడిందనీ, వారి నిర్ణయాలు ఎన్నికల సంఘాన్ని బంధించవని అన్నారు ఒక పక్షముఖ కాంగ్రెస్ నాయకుడు జిల్లాలనుంచి వచ్చిన ఫిర్యాదులను విచారించడానికి యీ సంఘాన్ని నియమించారు. ఎన్నికల సంఘం అధికారులను త్రిసభ్య సంఘానికి అప్పగించే ప్రసక్తేలేదని కార్యదర్శులలో ఒకరైన శ్రీ వి బి. రాజు అన్నట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం శాసనసభ్యులుగా ఉన్నవారి విషయంలో, పంచాయతీ అధ్యక్షులు మండల కాంగ్రెస్ సంఘాలు కమక వారిని బలపరిస్తే తిరిగివారినే నిలబెడతామని ఎన్నికల సంఘ సభ్యులలో ఒకరన్నారు

ఇవాళ్టి సమావేశానికి, శ్రీ సంజీవయ్య, శ్రీ అల్లూరి, శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ పి వి జి రాజు శ్రీ బాసిరెడ్డి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి, శ్రీ వి. బి రాజు, శ్రీ జి వి. నరసింగరావు, శ్రీ పి వి నరసింహారావు హాజరైనారు. శ్రీ వల్లంరాజు సమావేశానికి అధ్యక్షత వహించారు కార్యదర్శులు శ్రీ పి వెంకట్రావు, శ్రీ మంతెన వెంకట్రాజు కూడా హాజరైనారు.

వాయిదాకు కారణం

ఇవాళ్టి సమావేశానికి అఖిల భారత పరిశీలకులలో ఒకరైన శ్రీ వి. వి. థామస్ రాకపోవటం నేటి సమావేశం వాయిదా పడటానికి ఒక కారణమని తెలుస్తున్నది

ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి ఢిల్లీ వెళ్ళనున్నారు వీరి రాకను పురస్కరించుకొని శ్రీ వి కె మీనన్ పోత్సాహంపై అధిష్ఠాన వర్గ నాయకులు ఆంధ్ర కాంగ్రెస్ వ్యవహారాలను చక్కపెట్టడానికి సమరోత్సాహం చేయవచ్చునని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది

బలా బలాలు

ఇదిలా ఉండగా, నేడొక ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మా విలేకరితో మాటాడుతూ రాష్ట్రం మొత్తంమీద 60 శాతం నియోజక వర్గాలలోని మండల కాంగ్రెస్ సంఘాలు పంచాయతీ అధ్యక్షులు మంత్రివర్గ బృందానికి అనుకూలంగా జిల్లా పరిశీలకుల ఎదుట సాక్ష్యమిచ్చినట్లు చెప్పారు జిల్లా కాంగ్రెస్ సంఘాలు సిఫారసు చేసిన జాబితాను చూస్తే

(మిగతా 8వ పేజీలో)

బెల్గ్రేడ్ మాస్కో పర్యటనలను పూర్తి చేసుకొని ప్రధాని నెహ్రూ గత సోమవారంనాడు భారత రాజధానికి తిరిగి వచ్చినప్పుడు ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ, కేంద్రమంత్రులు అయనకు పాలం విమానాశ్రయంలో మనస్వాగత మిచ్చినప్పటి దృశ్యం.

బెల్గ్రేడ్, మాస్కో చర్చల విశేషాలు

పార్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12

బెర్లిన్ సమస్యపై పరిష్కారం కుదుర్చుకోవటంలో ఉన్న ఇబ్బందులు అధిగమించ వీలులేని వేమీ కావని ప్రధాని నెహ్రూ నేడిక్కడ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల సమావేశంలో తమ ఐరోపా పర్యటనను గురించి ప్రసంగిస్తూ అన్నారు.

మొత్తంమీద పరిస్థితి చాలా ప్రమాదకరంగానే ఉన్నప్పటికి యుద్ధాన్ని నివారించటం వీలవుతుందనే ఆయన అభిప్రాయపడ్డారు

శ్రీ నెహ్రూ సుమారు గంటకుపైగా ప్రసంగించారు బెల్గ్రేడ్ సమావేశం విశేషాలను కృశ్చేవ్‌తో తమ చర్చల వివరాలను ప్రధాని తెలియపరచారు ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు కూడా హాజరైనారు.

జర్మనీ ఏకీకరణ

జర్మనీ ఏకీకరణ గురించి మాట్లాడుతూ ప్రధాని జర్మనీ ప్రజలలో పెక్కుమంది ఏకీకరణను కోరుతున్నప్పటికి అది ఏ పద్ధతిలో జరగాలనే విషయంపై వారిమధ్య ఏకీభావం కుదరటంలేదని ప్రధాని అన్నారు అంతేకాక జర్మనీ తిరిగి ఏకమైనకత వంతమైన రాజ్యంగా ఏర్పడినట్లయితే యూరప్‌కు ప్రమాదం ఏర్పడగలదన్న భయంకూడా కొందరికి ఉన్నది అని ఆయన అన్నారు.

తూర్పుజర్మనీ అస్థిత్వాన్నిగురించి నటయితే బెర్లిన్‌లో నైతికేతరు మరోటోట నైతికేమీ ఏర్పడిఉన్న ఇబ్బందులు చాలావరకు పరిష్కారంకాగలవని ఆయన అన్నారు

ఇతర దేశాలు అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభిస్తే తప్ప తాము ప్రారంభించబోమని మొదటే అన్నప్పటికి రష్యా అణ్వస్త్ర పరీక్షలను ఎందుకు ప్రారంభించవలసి వచ్చినదో కృశ్చేవ్ సవిస్తరంగా వివరించారని ప్రధాని చెప్పారు సహారాలో ఫ్రాన్స్ అణ్వస్త్ర పరీక్షలు జరిపినదని అమెరికా కూడా పరీక్షలు జరపటానికి సర్వసన్నద్ధంగా ఉందనదని వారంటున్నారు

బెల్గ్రేడ్ సమావేశాన్ని గురించి మాట్లాడుతూ శ్రీ నెహ్రూ అది మంచి

(మిగతా 8వ పేజీలో)

ప్రధాని నెహ్రూతో శ్రీ సంజీవరెడి చర్చలు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 12

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ ప్రధాని నెహ్రూతో కలిసి సంభాషణలు జరిపారు

వారి సంభాషణలలో పంజాబ్ పరిస్థితి, కాంగ్రెస్ ఎన్నికలసన్నాహాలు పరిశీలనకు వచ్చినట్లు తెలుస్తున్నది.

బీహార్ మంత్రివర్గంపై అవిశ్వాసం

తీర్మానంపై విధానసభ చర్చ

పాట్నా, సెప్టెంబర్ 12

బీహార్ మంత్రివర్గానికి వ్యతిరేకంగా ఏడుగురు పి. ఎస్ పి. సభ్యులు కలిసి గత శుక్రవారం వారు నోటీసు ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై శాసన సభలో నేడు చర్చ ప్రారంభమైనది.

అవిశ్వాస తీర్మానాన్ని శ్రీ కర్పూరీ ఠాకూర్ నేడు సభలో ప్రతిపాదించారు.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, శ్రీ రాకూర్ రాష్ట్రంలో అవినీతి చాలా పెరిగిపోయినదని, హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతలో ఒక అవినీతి నిరోధక కమీషన్‌ను ఏర్పరచి ఆరోపణలపై విచారణ జరపించాలని కోరారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కార్యానందశర్మ తీర్మానాన్ని బలపరుస్తూ డాక్టర్ శ్రీ కృష్ణసిన్హా చనిపోయిన తర్వాత శ్రీ బినోదానంద్ ఝా ముఖ్యమంత్రి అయినప్పుడు రాష్ట్రంలో అవినీతిని నిర్మూలించటమే తమ ప్రథమ కర్తవ్యమని ప్రకటించారని అయితే నాటికీ నేటికీ అవినీతి పెరిగినదే కాని తగ్గలేదని అన్నారు

కామన్వెల్త్ ఆర్థిక సమావేశం ప్రారంభం

ఉమ్మడి మార్కెట్ సమస్యపై చర్చ

అక్రా, సెప్టెంబరు 12

13 కామన్వెల్త్ దేశాలకు చెందిన ఆర్థిక నాయకులు నేడిక్కడ సమావేశం ప్రారంభించారు. ఆఫ్రికా భూభాగంపై ఈ సమావేశం జరగటం ఇదే తొలిసారి.

సమావేశం ప్రారంభమవటంతోనే ఐరోపా ఉమ్మడి మార్కెట్ సమస్యపై వాదోపవాదాలు ప్రారంభమైనవి మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో ఈ సమస్యకే అత్యధిక ప్రాధాన్యం లభించే సూచనలు ఉన్నాయి.

ఈ కామన్వెల్త్ ఆర్థిక సంప్రదింపుల సంఘం సుమారు 60 కోట్ల మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నది.

ఐరోపా ఉమ్మడి మార్కెట్ సమస్యను ఆస్ట్రేలియా కోశాధికారి హెరాల్డ్ హోల్ట్ ప్రస్తావించారు. ఉమ్మడి మార్కెట్‌లో చేరటానికి బ్రిటన్ సరయించటంవల్ల కామన్వెల్త్ బలహీనమై పోగలదన్న అభిప్రాయాన్ని అయన ప్రకటించారు ఈ విషయంలో బ్రిటన్ హామీలు ఇచ్చినందుకు అయన కొంత సంతృప్తిని ప్రకటించారు.

నేటి ప్రారంభ సమావేశానికి మనా భారత పాకిస్తాన్ నైజీరియా తదితర దేశాల ప్రతినిధులు తమ తమ జాతీయ దుస్తులతో హాజరైనారు

మశూచి నిర్మూలనకు ప్రభుత్వ సహాయం

గ్రామాలకు సంతాన నిరోధక పరికరాల సరఫరా: కేంద్ర ఆరోగ్యమండలి సిఫారసులు

హైదరాబాదు, సెప్టెంబరు 12

మశూచి నిర్మూలనకూ, జిల్లా స్థాయిలో కుటుంబ నియంత్రణ అధికారుల నియామకానికీ మాటికి నూరుపాళ్ళు విరాళం ఇవ్వాలని కేంద్ర ఆరోగ్యమండలి సమావేశం సిఫారసు చేసింది.

ఈ మండలి సమగ్ర వార్షిక సమావేశం నేటితో ముగిసింది.

మశూచి నిర్మూలనకి సంబంధించి కేంద్రం రుణాలిస్తాయనీ ఈ రుణాన్ని 30 వాయిదాలలో తీర్చుకొనేటు ఏర్పాటు చేయాలనీ కూడా వీరు సిఫారసు చేశారు.

కుటుంబ నియంత్రణకు సంబంధించిన సిద్ధాంతంలో, ప్రతి రాష్ట్రంలోను, పరివార్ కల్యాణ్ సహాయకుల హాలంటిది ఏర్పాటు ఏర్పాటు చేయాలన్నారు గ్రామాలలోని ప్రజలకు సంతాన నిరోధక పరికరాలను విరివిగా సరఫరా చేయాలన్నారు.

సంవత్సరానికి 80 వేల జనాభాకు 400 అనుపాతను లక్ష్యంతో కార్యక్రమం ప్రారంభించాలన్నారు.

స్థానికాభివృద్ధి పనులకు కేటాయించిన ధనంతో ప్రతి రాష్ట్రంలోను విరివిగా నీటి సరఫరా పథకాలను అమలు చేయాలన్నారు

గ్రామాలలో పాకిదొడ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రతి రాష్ట్రంలోను ఒక్కొక్క జిల్లాలో ముందుగా అమలు చేయాలన్నారు

మరుగుదొడ్ల నిర్మాణానికి సబ్సిడీ ప్రతి రాష్ట్రంలోను రెండు మూడు

(మిగతా 8వ పేజీలో)

కాల్పులకు దారితీసిన భూమి తగాదా

దాట్ల గ్రామంలో ఐదుగురికి గాయాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 12

మహబూబాబాద్ తాలూకాలోని దాట్లగ్రామంలో గత శనివారంనాడు రెండువర్గాలమధ్య జరిగిన కొట్లాటలో ఐదుగురికి తుపాకిగుళ్ళ గాయాలు తగిలినట్లు నేడిక్కడ పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

భూమి తగాదాను పురస్కరించుకొని ఈ కొట్లాట జరిగినదని తెలుస్తున్నది.

యూదుల ఉగాది సంఘర్షణ

అల్జీర్సు, సెప్టెంబరు 12

నిన్న యూదుల ఉగాది సందర్భంగా, పశ్చిమ అల్జీరియాలో యూదులకు, ముస్లిములకు జరిగిన సంఘర్షణల్లో పలువురు గాయపడ్డారు.

ఒక యూదుకుర కారుని ముసిం యువకుడు కత్తితో పొడవటంతో ఉద్రేకాలు రెచ్చిపోయి ఘర్షణలకు దారితీశాయి

ఐరాస్‌లో కోపోద్రిక్తులైన యూరపియన్ జనం రెండు ముస్లిం దుకాణాలను నిప్పంటించారు అల్జీర్సులో ఇరువురు ముస్లింలపై కాల్పులు జరిపారు.

బ్రెజిల్ అంతర్జాతీయ విధానంమారదు

మంత్రి శ్రీ డాంటాస్ ప్రకటన

రియోడిజనీరో, సెప్టెంబర్ 12

మాజీ బ్రెజిల్ అధ్యక్షులు శ్రీ జనియోవ్యాడాస్ ప్రభుత్వంయే అంతర్జాతీయ విధానాన్నయితే అనుసరించిందో అదే పద్ధతికి తమ ప్రభుత్వం మార్పేమీ చేయదలచలేదని నూతన విదేశాంగ మంత్రి శ్రీ శాంటియోగో డాంటాస్ నిన్న పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

తటస్థ దేశాలతో సత్సంబంధాలు నెలకొల్పుకుంటూ అంతర్జాతీయ రంగంలో బ్రెజిల్ ప్రతిష్ఠకు భంగం రాకుండా పెంచే రీతిగా ప్రాతినిధ్యాన్ని అనుసరించ దలబామనికూడా వీరు తెలియజేశారు.

నేడే 6-15 గంటలకు బ్రహ్మాండమైన విడుదల!
అపూర్వ సాహస కృత్యముతో నిండిన మహోజ్వల చిత్రం.
******** విశ్వశాంతి పిక్చర్స్ వారి ********
★ విప్లవస్త్రీ ★

దర్శకత్వం తిరుముగం | సంగీతం పామర్తి | సంభాషణలు సముద్రాల (జూనియర్) | పాటలు సముద్రాల (సీనియర్)
నటీనటులు: అనందన్, ఎమ్. ఆర్. రాధ, పుష్పలత.
రీగల్ - హైదరాబాద్ రాహత్ - ముషీరాబాద్ రాజేశ్వర్ - సికిందరాబాద్
ఆటల సమయాలు: 6-15, 9-30
రుచు ప్రత్ర శని ఆదివారాలలో 3 ఆటలు: 3 15 6-15, 9.30
— అన్నిచోట్ల పిక్చర్స్ రిలీజ్ —

పంచాంగం

బుధవారం

13 సెప్టెంబరు, 1961

శ్రీ ప్లవ నంవత్సర భాద్రపద శుద్ధ తదియ పగలు 1-44 వరకు, చిత్త రాత్రి 8 51 వరకు వర్జ్యం రాత్రి 2-47 మొదలు 4-29 వరకు పంచమి తిథి.

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు నిలకడ, వస్త్ర నూలు మార్పు కుండవు. నూనెలు మంది. వనువు మిర్చి తేజి ధాన్యాలు, అవరాలు, నిలకడ.

రైతులకు:- నూతన ప్రారంభములకు, పశువులు, ధాన్యాలు కొనుట అమ్ముటకు, నీటి వనరులు ఏర్పాట్లకు మంచిది.

మంచిచెడ్డలు:- నిత్యకృత్య వృత్తి వ్యాపారాలకు మంచిది. నూతన వస్త్రయత్నాలకు, డబ్బు లావాదేవీలకు, స్థిరాస్తి లావాదేవీలకు, గవర్నమెంటు పనులకు: నౌకర్లతో వ్యవహరించుటకు మంచిదికాదు. కలహములు చోరభీతి కలుగవచ్చు.

అదృష్టసంఖ్యలు;— 9-4-0.

ఆంధ్రభూమి

బుధవారం 13 సెప్టెంబరు, 1961

అల్పసంఖ్యాక వర్గాలు

ఆంధ్రప్రదేశ్‌లోని అల్పసంఖ్యాకవర్గాల ప్రతినిధులూ, వ్యక్తులూతమతమ నివేదికలతో వివిధ రాజకీయ పక్షాలను కలసినట్లు తెలుస్తున్నది. వీరందరూ స్వార్థంతోనే ఉన్నట్లు కన్పిస్తున్నది. ప్రధానమంత్రి నుండి గ్రామ సాయకుని వరకూ తమ వెగ్గాలను వీరు ఉటంకించారు. పర్యవసానంగా అల్పసంఖ్యాక వర్గాలు ఈ వర్గాల వారందరికీ అశాభంగమే కలిగినట్లు తెలుస్తున్నది. ఎన్నికల సంఘ నిర్ణయాన్ని బట్టి చూడగా ఈ అల్పసంఖ్యాక వర్గాలవారికి ఏ విధమైన ప్రయోజనమూ సిద్ధించకపోగా అగ్రవర్ణీయులకే అధికస్థానాలు లభించినట్లు తెల్లడి అవుతున్నది.

అయితే ఎన్నికల కమీషనరు గుర్తించిన రాజకీయ పక్షాలనుగానీ, కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం నియోగించిన పరిశీలక సంఘం కానీ తమ బాధ్యతలను నక్కమంగా నెరవేర్చిందా అనే విషయం సందేహాస్పదంగానే ఉన్నది.

ప్రతి రాష్ట్రంలోనూ ఈ వర్గాలవారు వేలలో నో లక్షలలో నో ఉంటూనే ఉన్నారు. అయితే వీరు గ్రామాలలోనూ నగరాలలోనూ చెదురు మదురుగా ఉన్నారు. అందువల్ల వీరు మిగిలిన వారితో సమంగా నిలబడలేక పోతున్నారు. అయినా వారిలో మేధావులు లేరని అనలేము. అయితే అగ్రవర్ణీయులు తమ సర్వవిధబలాలతో అల్పసంఖ్యాకులను ఓడించగలరు. ఇందుకు ఈ పరీయులేమీ అందోళన చెందడంలేదు కానీ, ఈ ప్రజా స్వామ్యంలో రాజ్యాంగం అనుగ్రహించిన హక్కులు ఎంత వరకూ రక్షింపబడతాయనైనే వీరిని వేధిస్తున్నది.

ఈ సందర్భంలో వీరు ఒక్కటే ప్రశ్నిస్తున్నారు. ప్రభువులకే పల్లకీలను ఇలా మోస్తుండటమేనా మా జీవిత లక్ష్యం-అని. వీరి మాట ఇలా ఉండగా విద్యా రాజకీయ రంగాలలో ఎంతో ముందుకు పోయినా సాంఘిక, ఆర్థిక రంగాలలో వెనుకబడిన తరగతులవారి స్థాయికి నిలబడే వారిగతి ఏమిటి ?

భారతదేశంలో సామ్యవాదం నెలకొనకపోయినట్లయితే అరాచకమో, నియంతృత్వమో తప్పదని భారత రక్షణమంత్రి కృష్ణమీనన్ అన్నమాటలు మంతవ్యాలు. అయితే శ్రీ మీనన్ వ్యాపసాయక ప్రాంతాలకు ఈ సూత్రాన్ని అన్వయించగలరా ?

రాజకీయాలలో ఇది అన్వయించదా ?

రాజ్యాంగ రచనా సందర్భంలో స్త్రీ, పురుషుల మధ్య, కుల, మతాలమధ్య భేదాలు చూపలేదని ఆయన అన్నమాటలు సత్యమేనా ? అందరికీ సమానావకాశాలు ఈ నాడు లభించాయా ? గౌరవ మర్యాదలు సమస్థాయిలో జరుగుతున్నాయా? రాజకీయ విప్లవం విపరీత దాహానికి దారి తీసిందని ఆయన అంటున్నారు. ఈ దాహం అధికార వర్గీయులకే తీర్చుకునే హక్కులు ఉన్నవా ? మిగిలిన వారందరూ కళ్ళు తేలవైచి చూడవలసిందేనా ?

రాజకీయ రంగంలో సామ్యవాదం నెలకొన్నా, నెలకొనక పోయినా అరాచకాన్ని ఎవరూ వాంఛించటం లేదు.

రక్షణమంత్రి సూక్తులను కాంగ్రెస్ వారు అక్షరాలా జరపాలనే మేము కోరుతున్నాము.

యువజన సంఘ కార్యకలాపాలు

మేయరుచే సహాయం బొగానం

హైదరాబాద్ సెప్టెంబర్ 12

లాల్‌దర్వాజా యువజన సంఘ కార్యాలయంలో నిన్న మేయరు శ్రీరామమూర్తి వాయుదు ప్రవంగించ్లూ, త్వరలోనే పురపాలక సంఘం పాత నగరంలో సాంఘిక వాడను ప్రారంభించాలని ప్రభుత్వానికి సూచనలు పంపదలచిందన్నారు.

నవోదిత్ కళానికేతనను మేయరు సందర్శించి ఈ సికితనానికి క్రీడారంగాన్ని మంజూరు చేయడానికి పురపాలక సంఘం సహాయ పడుతుందన్నారు. విజయ గ్రంథాలయానికి తగిన సహాయం చేస్తామని కూడా మేయరు నాగానం చేశారు.

నృత్యనాటక పోటీలు

దరఖాస్తులకు గడువు పొడిగింపు

హైదరాబాద్, సెప్టెంబరు 12

వై. యం. సి. ఎ. వారు ఏర్పాటు చేసిన అఖిల భారత నృత్య, సంగీత పోటీలకు దరఖాస్తులు పంపడానికి యీ నెలాఖరు వరకు తేదీ పొడిగించారు.

అక్టోబరు 28 నుంచి యీ పోటీలు 5 రోజులు జరుగుతాయి

మెదక్ జిల్లాలో పొదుపు ఉద్యమం

సంగారెడ్డి, సెప్టెంబరు 11

ఈ మాసం మొదటి వారాంతానికి చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం ద్వారా రు. 89 250 లు. బహుమతి పత్రాల అమ్మకాలవల్ల రు. 6,795 లు మెదక్ జిల్లాలో వసూలయిందని తెలుస్తున్నది.

బొగ్గులకుంటలో వినోబా జన్మదినోత్సవం

హైదరాబాద్, సెప్టెంబరు 12

బొగ్గులకుంట్ల వినోబా రాత్రి పాఠశాలలో వినోబా జన్మదినోత్సవం జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు న్యాయవాది శ్రీ జి. శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఈ సభలో సాంఘిక సేవకుడు శ్రీ అజీజ్‌బుంబొఅలి, శ్రీ యుతులు నర్సింలు, డి. తులసీదాస్‌లు ప్రసంగించారు.

కాంగోనుంచి భారత సైనికుల రాక

బొంబాయి, సెప్టెంబరు 12

కాంగో లో సంవత్సరంపాటు సమితి సైనికదళంలో పనిచేసిన తొలి భారత సైనికులజట్టు నేడు యిక్కడకు తరిగివచ్చారు.

నవసమాజ నిర్మాణం ప్రభుత్వ ధ్యేయం

:(o):

ముఖ్యమంత్రి ఉద్ఘాటన

శ్రీకాకుళం, సెప్టెంబరు 11

శ్రీకాకుళంలోని ప్రభుత్వకళాశాల భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య యిట్లాఅన్నారు.

48 కోట్ల భారతీయులకు నవ్యరీతులో నవనవోన్మేషమైన విధంగా సామ్యవాదనవసమాజాన్ని నెలకొల్పుటయే భారత ప్రధాని పండిట్ నెహ్రూ ఉద్దేశం అదే నా ధ్యేయం ఈ వాడు భారత ప్రజలు ఆర్థిక వైజ్ఞానిక ఆరోగ్య వ్యావసాయక పారిశ్రామిక రంగాలో గావిస్తున్న అభివృద్ధికి జలవిద్యుత్ ప్రాజెక్టులు, భారీ పరిశ్రమలు మధ్య తరగతి చిన్న చిన్న పరిశ్రమలు కడుతూన్న కాలేజీలు మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలు నూతన విశ్వవిద్యాలయాలు బడేసి మైళ్లకుకూడా గ్రామాల్లో తెరుస్తున్న హైస్కూళ్లు కృషిలో ఫలితాల్లో కనిపిస్తున్న నగ్న సత్యాలు ఇదంతా ప్రజల్లో వెల్లువలై ఎస్తూన్న ఉత్సాహం నూతనదేశం నా ప్రజలనే భావంతో జరుగుతూన్న చరిత్ర అంటూ మన ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య శ్రీకాకుళం ప్రభుత్వ కళాశాలకు 5000 మంది పట్టణ జిల్లా ప్రజల సమక్షమందు ప్రారంభోత్సవం గావించారు.

విద్యార్థులు దేశభక్తి, దైవభక్తి గురుభక్తి, క్రమశిక్షణల్లో అదర్శులవాలి ఈ విద్యారీలోకంలో లోపాలకు బాధ్యత అధ్యాపకులదే. అందరం ఒకే కుటుంబమని విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, వర్తకులు కర్షకులు, కార్మికులు భావిస్తే అందరికీ సుఖం, సంతోషం కలుగుతాయి. అనాడే భారతిలో సామ్యవాద నవసమాజం ఏర్పడుతుంది. అన్నారు.

శ్రీ బొడ్డేపల్లి రాజగోపాలరావు సభకు అధ్యక్షత వహించారు.

గృహ నిర్మాణాలకు 150 వేల మంజూరు

బందరు, సెప్టెంబరు 11

భారతవాణిజ్య భీమాసంస్థ గృహనిర్మాణ పథకాలకు తమ నిధుల నుంచి అనుమతించే ఆలోచనలో ఉండడంవలన బందరు జీవితభీమా ఉద్యోగులు కూడా యీ అవకాశమును పొందేందుకునిన్న డివిజనల్ ఆఫీసు ఆవరణలో సిబ్బంద సంఘ అధ్యక్షుడు శ్రీ టి శౌరీగారి అధ్యక్షతను సమావేశమై గృహ నిర్మాణ పథకాలపై కూలంకషంగా చర్చలు జరిపారు. సహకార గృహనిర్మాణ సంఘాన్ని రూపొందించుకునేందుకు యీ క్రింది తాత్కాలిక కార్యాచరణ సంఘాన్ని నియమించుకున్నారు. అందులో శ్రీయుతులు మాచర్లరామారావు. తెనాలి శౌరీ, కుంచె శ్రీరామచంద్రమూర్తి, ఒ. వి. జి. సుబ్రహ్మణ్యం, వి. యల్. యన్. చౌదరి వి. యస్. కృష్ణ, అర్జా రామారావు గార్లు ఉన్నారు.

ఈ సంఘం బందరు భీమా ఉద్యోగులకు మాత్రమే పరిమితం కాబడినది.

విత్తనాల సంఘ సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 11

తృతీయ పంచవర్షప్రణాళికలో చమురు విత్తనాల అభివృద్ధి పథకం చమురు విత్తనాల వ్యవసాయ పరిశోధన, వేదుపెనగ సాంద్రీకృత పథకం మున్నగు అంశాలపై సెప్టెంబరు 12 నుంచి 15 వరకు జరిగే కేంద్ర విత్తనాల సంఘ సమావేశంలో చర్చిస్తారు. ఈ సమావేశం మెడికల్ ఆఫీసర్స్ మెస్ హాలులో జరుగుతుంది.

ఈ సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. యం గాంధి సభకు అధ్యక్షత వహిస్తారు.

ప్రమాదించిన సెలవదినం

న్యూయార్కు, సెప్టెంబరు 11

ఈ వారం చివరిభాగంలో తన సంవత్సరపు కార్మిక దినాన్ని, కాలిఫోర్నియాలో లేచిన అడవి నిప్పులో, పడవామింగ్‌లోను, కొలరాడోలోనూ ప్రజ్వరిల్లిన మంచు తుఫానులతో, పశ్చిమ మధ్యంలో చెలరేగిన పిడుగుల తుఫానుతో ప్రాక్ సముద్రంలోని ఉక్కు పూటలలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు జరుపుకొన్నవి కొన్నికోట్ల మోటారుకార్లు రస్తాలనుండి తప్పిపోయాయి. గత అదివారం మధ్యాహ్నానికి రస్తాలమీద తిరుగుతూ మరణించినవారి సంఖ్య దాదాపు 180

కొండాపూర్ హైస్కూల్

10 వ తరగతి పారంభం

సంగారెడ్డి, సెప్టెంబర్ 11

దేశం నలుమూలల. విద్యను వ్యాప్తిచేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తుల ఏర్పడిన అనంతరం పాఠశాలలు ఉన్నచోట్ల అదనపు తరగతులనూ పాఠశాలలులేని పాఠశాలల నెలకొల్పడం జరుగుతున్నదనీ కొండాపూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 10వ తరగతికి ప్రారంభోత్సవంచేస్తూ మెదక్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శాసన సభ్యుడు శ్రీ అర్. నరసింహారెడ్డి అన్నారు.

ఈ సభకు శాసనసభ్యుడు శ్రీ బాగారెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో పటంచేరువు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పి. రామగంధ్రారెడ్డి, కొండాపూర్ మ్యూజియం క్యూరేటర్ శ్రీ రాజగోపాల్ కూడా ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయులు వందన సమర్పణ చేశారు.

మహబూబ్ నగరు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమం

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 12

జిల్లా పరిషత్తు 4వ స్థాయి సంఘ సమావేశానికి కలెక్టరు శ్రీ వయ్యద్‌బాజా మహబూబ్‌హుశేన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశం యీనెల 8న జరిగింది.

1961-62 అభివృద్ధి కార్యక్రమం క్రింద 210 పనులను చేపట్టినట్లు, అందులో 40 కార్యక్రమాల పని జరుగుతున్నటు కలెక్టరు వెల్లడించారు.

క్రింది తరగతి ప్రజల పదుపాయం కోసం చేపట్ట పనులను పరిరించాలని జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి కోరారు.

జిల్లా ప్రత్యేక సంక్షేమాధికారి శ్రీ పి. శామ్యూల్ వివరాలు తెలియచేశారు, జిల్లాలో ప్రాథమిక విద్యాభివృద్ధిని గురించి శ్రీ దక్షిణామూర్తి నివేదిక చదివారు.

ఆంధ్రప్రదేశ్‌లో జనుముపంట

హైదరాబాదు, సెప్టెంబరు 11

ఆంధ్రప్రదేశ్‌లో బొంబాయి జనుము పంట భూముల విస్తీర్ణం గడచిన సంవత్సరం చేయబడిన 7500 ఎకరాలకు బదులుగా 2 శాతం తగ్గుదలకు నూచిస్తూ 72400 ఎకరాలకు అంచనా చేయబడింది. గత ఇయిదు సంవత్సరాలుగా యీ పంట భూమి 74500 ఎకరాలు ఉంటుండగా ఇప్పటి లెక్కల ప్రకారం 2 శాతం తగ్గుదల కనిపిస్తున్నది.

నల్గొండ జిల్లాలో పంట భూమి విస్తీర్ణం పెంచినట్లు తెలుస్తున్నది. అయితే శ్రీకాకుళం' కృష్ణా, మెదక్, మహబూబ్‌నగర్, ఆదిలాబాదులలో యీ పంట తక్కువ భూమిలో వేయబడినందు వల్ల అంతంగా పెరుగుదల కనిపించదు. మిగిలిన జిల్లాలలో యీ పంట భూమి అందనాగత సంవత్సరం వలనే ఉన్నది. అనంతపురం, కడప, చిత్తూరు. కరీంనగర్ జిల్లాలలో యీ పంట వేయబడిన భూమి అతి స్వల్పం.

శ్రీకాకుళం, విశాఖపట్నం, కృష్ణా గుంటూరు, హైదరాబాదు, మెదక్ మహబూబ్‌నగర్, నల్గొండ. కరీంనగర్, ఆదిలాబాదు, జిల్లాలలో ఇదివుఖ్యమైన పంట రాష్ట్రంలో పంట పండించబడే మొత్తం విస్తీర్ణంలో 8శాతం యీ జిల్లాలలోనిదే,

విచిత్ర ఫ్రెంచి అగ్నిమాపక యంత్రం

పారిస్, సెప్టెంబరు 11

ప్రపంచ ఫ్రాన్సులో నిర్మాణం పనిలో ఒకఅగ్నిమాపకదళం వారి కనుగొని వ్యవహారానికి ఒక విచిత్రమైన అగ్నిమాపక యంత్రం పనిచేస్తున్నది.

దీని ముందు భాగం సిట్రోయెన్ 2 సివిలియాను రెండు సగభాగాలుగా కలిగి ఉన్నది. కాబట్టి దీనికి రెండు యంత్రాలూ యిదరు డ్రైవర్లూ (ఒకరి వీపుకొకరుదాపుకొని కూర్చొని) కావాలి అడవుల్లో రెండు చెట్ట బారులమధ్య వెనక్కి ముందు కూ అతివేగంగా పోగలిగేటట్లు చెయ్యి దానికీయా పద్ధతి ప్రవేశపెట్టబడింది.

బందరులో రోడ్ల నిర్మాణానికి రు 150 వేలు మంజూరు

మచిలీపట్నం, సెప్టెంబరు 11

శ్రీ నన్నాల వేణుగోపాలరావు అధ్యక్షతను యిటీవల జరిగిన పురపాలక సంఘ సమావేశంలో, బందరులో తారు, కంకర రోడు నిర్మాణమునకై సుమారు రు. 1 50 000లను మంజూరు చేస్తూ తీర్మానించారు. దుస్తుంబాదీ మాధ్యమిక పాఠశాల భవనము అభివృద్ధికై రు 5,300 లున్నూ, మరుగుదొడ్ల నిర్మాణమునకు రు. 1780 లున్నూ కూడా అంచనాలమొత్తం మంజూరు చేయబడెను

మాచవరం రోడ్డు నకు 6 500 లున్నూ, రెల్వే పీడరు రోడునకు 8 600 లున్నూ టెండర్లను ఆమోదించిరి. పెడింటి వారి అగ్రహారంలోని నివాసులు, అక్కడ మంచినీటి పైపులైనులను వేయుటకు ఖర్చులోనాలవంతు భరించుటకున్నూ మిగతాది పురపాలక సంఘంవారు భరించుటకున్నూ ఆమోదించడమైనది. పట్టణంలో వివిధ ప్రాంతములలో కిరసనాయిలు విధి దీపాలు బదులు ఎలక్ట్రిక్ దీపములు వేయుటకు సుమారు 100 స్తంభములు మంజూరు చేయబడెను.

పట్టణములో "ఎమ్యూజుమెంటు పోకు లైసెన్సు యిచ్చినందుగాను కమీషనరుగారి చర్యను తీవ్రంగా విమర్శిస్తూ సభ్యులు ప్రసంగించారు వెంటనే ఆ లైసెన్సును రద్దు చేయవలసిందిగా కమీషనరును కోరడమైనది.

పట్టణములో పారిశుద్ధ్యము, రోడ్డు మీద చెత్త చెదారం ఎక్కడి వక్కడే నిల్వయుండుట, వర్షము నీరుతో ముఖ్యవీధులు గూడా మురుగుటకు కూడా ఆరోగ్య శాఖాధికార్లపై తీవ్రంగా విమర్శిస్తూ సభ్యులు ప్రసంగించారు. (స్వ. వి.)

రాష్ట్రఅభివృద్ధి రుణం

ఖమ్మంజిల్లా ముందంజ

ఖమ్మం, సెప్టెంబర్ 12

రాష్ట్రఅభివృద్ధి ఋణానికి ఖమ్మం జిల్లా రు. 14 68,700 లు విరాళం ఇచ్చింది. ఈ కార్యక్రమాన్ని జయప్రదంచేసిన ప్రజలను జిల్లాకలెక్టరు శ్రీ కె. వి. నటరాజన్ అభినందించారు.

అకస్మాత్తుగా మరణించిన సమాజ విస్తరణాధికారి శ్రీ భావనారాయణ కుటుంబానికి కలెక్టరు సానుభూతి సందేశాన్ని పంపించారు.

జనసంఘ్ కార్యదర్శి పర్యటన

సికింద్రాబాద్‌లో బహిరంగసభ

హైదరాబాద్, సెప్టెంబరు 12

జనసంఘ దక్షిణమండలి కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషి సెప్టెంబరు, 12, 13, తేదీలలో ఇక్కడ పర్యటిస్తారు. సికింద్రాబాద్ మార్కెట్‌వద రేపు సాయంత్రం గం 7-30 లకు ప్రసంగిస్తారు.

హైదరాబాద్‌లో స్థానికజనసంఘం ఏర్పాటుచేసే మరోరెండు బహిరంగ సభలలో కూడా వీరు ప్రసంగిస్తారు.

రష్యాచే అణ్వస్త్ర ప్రయోగం

అమెరికా అణుశక్తి సంస్థ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 12

రష్యా నిన్న వాతావరణంలో మరో రెండు అణ్వస్త్రాలను ప్రయోగించింది. అందులో ఒకటి చాలా పెద్దది. అణ్వస్త్రాలను ప్రయోగించడం నారంభించిన యీ పదిరోజులలోను ఇంత పెద ప్రయోగం జరగలేదని అమెరికా అణుశక్తి సంస్థ నేడు ప్రకటించింది.

రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి

:(o):

ప్రభుత్వంవద్దకు కమ్యూనిస్టుల రాయబారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

చాలాకాలంనుంచి జైలులో ఉన్న రాజకీయఖైదీలను విడుదలచేయవలసిందిగా కోరుతూ ఒక ప్రతినిధి వర్గాన్ని ప్రధానమంత్రి నెహ్రూ వద్దకు పంపాలని కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గం నిశ్చయించింది.

దేశం మొత్తంమీద రాజకీయ ఖైదీలు సుమారు 70 మంది ఉన్నారట.

ఈ ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు అజయఘోష్, ఎస్ ఎ. డాంగే ఇ. యం. ఎస్. నంబూద్రిపాద్ భూపేష్‌గుప్తా, సోహన్ సింగ్ జాక్రీలు ఉంటారు.

అంతర్జాతీయ పరిస్థితి, ఎన్నికల ప్రణాళిక, పంజాబీసుబా, జాతీయ సమైక్యత మొదలైన సమస్యలను కూడా చర్చనీయాంశాలో తీర్చారు.

వేదకాలంనాడే మహిళలకు ప్రత్యేక ప్రతిపత్తి

సమితి మేళాలో ప్రసంగాలు

తిరుపతి సెప్టెంబర్ 12

చిత్తూరు పంచాయితి సమితివారిచే బొమ్మనముద్రంలో ఏర్పాటుచేయబడిన మూడురోజుల మేళా, వస్తు ప్రదర్శనోత్సవాలు పూర్తి అయినవి. పరిసర గ్రామాలనుండి సుమారు 20,000మంది పాల్గొన్నారు

సాయంకాలం ఏర్పాటు చేయబడిన మహిళాసమాజ సమావేశంలో ఉపన్యసిస్తూ, జిల్లా పౌరసంబంధశాఖోద్యోగి శ్రీ ఎస్ దొరస్వామిరెడ్డి, వేదయుగంనుండి మహిళలు పవిత్రస్థానాన్నలంకరించి అత్యంత సేవచేశారనియు, ఈనాటి దేశ కాలపరిస్థితులదృష్ట్యా సంఘసమగ్రాభివృద్ధికి స్త్రీల సహాయ సహకారాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలనియు జాతి గౌరవాన్ని మహిళలే పెంపొందించేందుకు తగినవారనియు అన్నారు.

ముఖ్య సేవికకుమారి ఎస్ కుసుమబాయి స్వాగతం చెప్పారు.

చిత్తూరు కస్తూరి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని అధ్యక్షత వహిస్తూ, భావి పౌరులను తయారుచేసే పవిత్ర బాధ్యత తల్లులపై నున్నదనియు గృహాన్ని స్వర్గధామం చేయగల బాధ్యత గృహిణిదేననియు అన్నారు. బొమ్మనముద్రం మహిళాసమాజకార్యదర్శిని వందనసమర్పణ చేశారు.

స్నాతకోత్సవ సభకు కలెక్టరు శ్రీ బి కె రావు అధ్యక్షతవహించారు. సమితి అధ్యక్షుడు శ్రీ కె. కుప్పిరెడ్డి, స్వాగతంచెబుతూ, మూడు రోజుల కార్యక్రమాలను, సహకరించి జయప్రదంచేసిన వారందరికి ధన్యవాదాలర్పించారు. వివిధాంశాలను సంబంధించినబహుమతులను కలెక్టరుగారు వంచిపెడుతూ, మేళాప్రదర్శనల ద్వారా లభించిన విజ్ఞానాన్ని గ్రామీణులు నిత్యజీవితంలో ఆచరణలో పెట్టేందుకు ప్రయత్నించాలన్నారు.

వ్యవసాయ ప్రదర్శనశాలకు ప్రథమ బహుమతి హైదరాబాదు, వైద్యశాఖవే యేర్పాటు చేయబడిన ("జస్ట్‌బ్యాంక్") రక్తపేకరణ నిధికి ద్వితీయ బహుమతి లభించాయి బొమ్మనముద్రం పరిషదున్నత పాఠశాలవారివే ప్రదర్శించబడిన "కాలచక్రం" (శ్రీ విద్వాన్ సి. వేణుచే రచింపబడిన) నాటకానికి ప్రథమస్థానం, రామాపురం బాలబాలికలు ప్రదర్శించబడిన "ప్రజాశిశిర రోహణం" నాటకానికి ద్వితీయస్థానం లభించాయి జిల్లాపౌర సంబంధాల శాఖవారిచే యేర్పాటు చేయబడిన చలనచిత్రప్రదర్శనతో జాతీయగీతాలాపనతో కార్యక్రమం సమాప్తమైంది. (స్వవి)

ఆటవిక జాతుల విచారణ సంఘం

జహీరాబాద్ సందర్శన

హైదరాబాద్, సెప్టెంబరు 12

ఆంధ్ర ఆటవికజాతుల విచారణ సంఘం జహీరాబాద్ సందర్శించిన సందర్భంలో సంఘ అధ్యక్షుడు శ్రీ రామచయ్యకుఇతరసభ్యులకు జహీరాబాద్ పంచాయితీసమితి అధ్యక్షుడు శ్రీ పి. నరసింహారెడ్డి సమాజాభివృద్ధి అధికారి శ్రీ బదరీనారాయణలు స్వాగతమిచ్చారు.

ఆటవికజాతులవారి సమస్యలను పరిశీలించటానికి సమాజాభివృద్ధి శాఖోద్యోగులతోపాటు ఈ సంఘం పటునాయక్ తండా, హరిజనాయక్ తండాలను సందర్శించింది.

ఎరువుల దిగుమతికి జనుము ఎగుమతి

భారతప్రభుత్వం అమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12

పరిశుద్ధ వ్యాపార సంస్థద్వారా రు 3 కోట్ల విలువగల జనుములు ఎగుమతిచేసి దానికి మారుగా ఎరువులను దిగుమతిచేసుకోవటానికి భారత ప్రభుత్వం అమోదించినట్లు తెలుస్తున్నది

కొదికాలంలో ప్రారంభమయిన ఈ ఎగుమతి దిగుమతుల విధానం 3 సంవత్సరాలపాటు అమలులో ఉంటుంది.

సికింద్రాబాద్‌లో శిశు వైద్యాలయం

:(o):

నగరపాలక సంఘ ఆధ్వర్యాన సంస్థాపన

హైదరాబాద్, సెప్టెంబర్ 12

సికింద్రాబాద్‌లో నగరపాలక సంఘ ఆధ్వర్యాన శిశువైద్యాలయం ఒకటి నెలకొల్పటం జరిగింది ఈ వైద్యాలయం నగరంలో వ్యాధిగ్రస్తులకు శిశువులకు ప్రయోజనకారిగా భావిస్తున్నారు.

హైదరాబాద్ డ్రైనేజీ పునర్నిర్మాణ పథకం

తొలిదశకే రు. 8 లక్షలకుపైగా వ్యయ మయిందట

హైదరాబాదు సెప్టెంబరు 12

హైదరాబాద్ మురుగునీటి పారుదల సౌకర్య పునర్నిర్మాణానికై యిప్పటికే దాదాపు రు 8 లక్షలకుపైగా హెచ్చించటం జరిగిందనీ మొత్తం ఈ కార్యక్రమానికి రు 25 లక్షలు వ్యయం కానున్నదనీ. అభిజ్ఞవర్గాల ద్వారా తెలుయవచ్చింది.

ఈ పథకంతో పాటు హైదరాబాద్ జిల్లా తాండూరు మురుగు నీటి పారుదల సౌకర్యాలకై రు 13 లక్షలు వ్యయ పరచినటూ ఏదో చిన్న చిన్న పనులు మినహా కార్యక్రమమంతా పూర్తి అయినట్లుగూడా తెలియవచ్చింది.

కుమ్మరికుంట్లకు మాతాశిశు రక్షణాలయం

అబ్బాపాలెంసమితి మంజూరు

మహబూబాబాద్, సెప్టెంబరు11

శ్రీ ఆర్ సురేంద్రారెడ్డి అధ్యక్షతన అబ్బాయిపాలెం పంచాయతీ సమితి సాయి సంఘాలు సమావేశమై కుమ్మరికుంట్ల గ్రామానికి మాతాశిశు రక్షణాలయాన్ని మంజూరు చేసినట్లు తెలుస్తున్నది.

ఎల్లారెడ్డిలో కలరా తగ్గుముఖం

ఎల్లారెడ్డి సెప్టెంబర్ 9

గతవారంరోగ్రామంలో ఎరివిగా కలరా వ్యాధి టీకాలువేసినందువల్ల ఎల్లారెడ్డి తాలూకాలో వ్యాధి పూర్తిగా తగ్గుముఖం పట్టింది

స్థానిక ఆరోగ్యధికార్లు అభివృద్ధి శాఖాధికార్లు తగిన కృషి సలుపుతున్నారు. (స్వ. వి.)

పెతిక్‌లారెన్స్ మృతి

లండన్, సెప్టెంబర్ 12

పూర్వపు బ్రిటిష్ ప్రభుత్వంలో ఇండియా, బర్మా వ్యవహారాల మంత్రిగానున్న లార్డ్ పెతిక్ లారెన్సు 10 తేది రాత్రి వైద్యాలయంలో మృతి చెందారు.

కేంద్రాల స్థాపన లాభాల కోసంకాదు

జాడేవల్లిగూడెం సెప్టెంబరు 12

వల్లజర్లలోనివర్క్స్‌షాప్, కుంచిన వల్లిలోని కుమ్మరి కేంద్రాలు శిక్షణ నివ్వటానికి నెలకొల్పారు కాని లాభాలు గడించే ఉద్దేశంతో కాదని జాడేవలిగూడెం సమాజాభివృద్ధి అధికారి అన్నారు. (స్వ. వి.)

అనారోగ్యంలో సైతం రాష్ట్రపతి అప్రమత్తత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

రోగగ్రస్తుడైనూడా అధ్యక్షుడు శ్రీ రాజేంద్రప్రసాద్ దేశంలో వివిధ విషయాలను జాగ్రత్తగా పరిశీలిస్తూ, గమనిస్తూ వచ్చారు. తారాపింగ్ చేస్తున్న నిరాహార దీక్షను గూర్చి వచ్చిన ధ్వని, రేగిన దుమ్ము అలా ఉండగా పంజాబులో జరిగిన ఒక అతి ముఖ్యవిషయం శ్రీ రాజేంద్రప్రసాద్ గమనించారు. ఇదిపంజాబు మంత్రి రావు బీరేంద్రసింగ్‌ని పదచ్యుతుని కావింపడంవల్ల యేర్పడ రాజ్యాంగ విధానంలోని సమస్య ఈ విషయంపై శ్రీ ప్రసాద్ తాను గాఢంగా అనుకున్న భావాన్ని వ్యక్తం చేస్తూ, పంజాబు గవర్నరుకు ఈయన పంపిన వనివల రాజ్యాంగ విధానంలోని విషయాలేవి సరిగా నడవకొనక పోవడం జరిగిందో విశదీకరించారు ఇప్పటి ప్రమీణులు కొంత మంది కైరాన్ ప్రభుత్వం రాజీనామా ఇచ్చి నూతన మంత్రివర నిర్మాణానికి దారిచూపి యుండాల్సిందని యీ నూతన మంత్రివరంలో బీరేంద్ర సింగుకు స్థానం యివ్వకుండా ఉండి ఉండాల్సిందనీ అభిప్రాయ పడుతున్నారు. ఈ విషయాన్ని మరింతలాగా విస్తరణ జరిపి వుండాల్సిందని శ్రీ ప్రసాద్ శ్రీ నెహ్రూతో అన్నారు.

లోక్‌సభలోని చర్చలను ప్రసాద్ ప్రత్యేకమైన శ్రద్ధ యిచ్చారు తో వింటున్నారు. శ్రీ నెహ్రూ తారాసింగ్‌పట్ల చూపిన విధానాన్ని శ్రీ ప్రసాద్ బలపరుస్తున్నటు తానేసదంగానూ యీ విషయంలో జోక్యం కలిగించుకోదలచనట్లు తెలుస్తున్నది. దేశం భిన్నాభిప్రాయం అవుతుందని అధ్యక్షులు ఎంతో విచారిస్తున్నారు.

ఆకాశవాణి

గురువారం

14-9-61

హైదరాబాదు-ఎ

405 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 సుప్రభాత్ 6 35 భక్తి రంజని 6.55 కార్యక్రమ వివరణ 7.00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడ వలె 7-45 సంగీత శిక్షణ 8 00 ఆంగ్లమున వార్తలు 8 15 హిందీలో వార్తలు 8-30 సంగీత పరిచయ కార్యక్రమము 8.45 వ్యవసాయ సమాప్తి.

మ॥ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 శ్రీ సంసార్ (ఉర్దూ) 1-30 రేడియో కళాశాల 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి వలె 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6.00 సాయి కార్యక్రమములు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 మరాటీ శ్రోతలకు 7-00 తెలుగులో వార్తలు 7 15 ఉర్దూలో కార్యక్రమము 7-30 ఆంధ్రలోని ప్రాచీన నాణెములు 7-40 విరామ సంగీతం 7.45 రాగం, తానం, పల్లవి 8-40 విరామ సంగీతం 8.45 సితార్ వద

గుంటూరు లేఖ :

కాంగ్రెస్‌లో ముస్లింల అవకాశవాదం-

—:(o):—

తెనాలి పార్లమెంటుసీటు జగ్గయ్యకు లభించదా?

(ఆంధ్రభూమి ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 12

కాంగ్రెసు పరిశీలకులు రానూ వచ్చారు. వెళ్ళనూ వెళ్ళారు వారటు నిష్క్రమించారో లేదో అప్పుడే మూటాముల్లె సర్దుకొని ఒక బదు రోజులున్నదనగానే ఈ కాంగ్రెస్ టిక్కెట్ల కోసం అర్జీలు దాఖలు చేసికొన్న మహనీయులందరూ హైదరాబాద్ వెళ్ళారు. వెళ్ళారని ఎవరికి వారికి బిక్కు బిక్కు మంటూనే ఉన్నది. వాస్తవానికి ఒక సీటుకు అయిదారుగురు నిలబడితే, అలా ఉండక ఎలా ఉంటుంది?

మొత్తం మీద, ఆ నాడు హైదరాబాదులో ప్రదేశ్ కాంగ్రెసు, భవనం ముందు 'క్యూ' లో నిల్చొని అర్జీలు- ముడులతో పటా-దాఖలు చేసినప్పుడు ఏంహైరాణి పడారో ఏమో, గాని, ఈ ఏ. పి. సి. సి. పరిశీలకులు వచ్చి నప్పుడు, వారికి సాక్ష్యమిచ్చే సందర్భంలో మాత్రం వారి తడబాటు, వారి తాపత్రయం వారి అతుర్దా రాష్ట్రం మొత్తం మీద అయా నగరాల ప్రజానీకాని కంతకు బాగా తెలిసిపోయింది.

ఏడయినప్పటికి వారందరి విషయంలో గల సాక్ష్యాన్ని ప్రదేశ్ ఎన్నికల సంఘం చూడాలి. వీరి మూలవలను కేంద్ర సంఘం పరిశీలించాలి. ఈ రెంటినీ తప్పించుకొని బయటపడితే ఇక అసలు మూలవిరాట్టు సంతృప్తి పడాలి. వీడయినా,శంఖంలో పోస్తేగాని తీర్థం గాదు గద! అప్పటికి గాని ఎవరి అస్థవ వారికి తప్పదు ఈ అవస్థలో నుంచి రాలి ఎవరెవరెలా బయట పడుతారో, బయట పడగలరో వరికి లింబి, సావధానంగా అంచనాలు వేసికొని, అప్పుడుగాని గాని జిల్లాలో స్వతంత్ర పార్టీ, జనసంఘ్ కమ్యూనిస్టు పార్టీలు తమ తమ అభ్యర్థుల పేర్లను బయట పెట్టవు ఏడయినప్పటికి, పరోక్షంగా కాంగ్రెసు, కాంగ్రెసేతర పార్టీలకు తమ తమ అభ్యర్థుల నిర్ణయం విషయంలో కొంతవరకు సాయపడిందనే చెప్పాలి

కాగా, ఈ పరిస్థితులు దృష్ట్యా, గుంటూరు జిల్లాలో కాంగ్రెసు ఎన్నికల రాజకీయాల చాటకం ఎలా రక్తి గడుతున్నదో తెలిసికోవటమవసరం.

ఎ. పి. సి. సి పరిశీలకులు ఈ జిల్లా పర్యటించి వెళ్లిన అనంతరం క్లుప్తంగా కొన్ని విషయాలను తెలియజేస్తా ఒక లేఖ వ్రాశాను. ఇది రెండవది

అడంగులకు ఫిర్యాదులు

ఈ పరిశీలకుల పరిశీలన సందర్భంలో ఇక్కడనుంచి కొన్ని ఫిర్యాదులు అడంగునకు పోయినట్లు వార్త. కొందరి అభ్యర్థుల విషయంలో, సాక్ష్యం చెప్పేవారిని వరిగా చెప్పనివ్వలేదనీ, కొన్నిసారులు ఈచెప్పిన సాక్ష్యాలను వారు వ్రాసికోలేదనీ, అసలు అభ్యర్థులే తమను గూర్చి కాము చెప్పకొన్న అంశాలను నక్రమంగా పరిశీలకులు వినలేదనీ. ఇలా రక రకాలుగా ఉన్నది కథనం.

ఏడయినప్పటికి మీరు చిన్నా చినకపోయినా మాకు ఎలాగో సీటు ఖాయంగా వస్తుందనుకొన్న వ్యక్తులు, అసలు దీనికోసం ఆశించని నిజాయితీ అయిన కాంగ్రెసు కార్యకర్తలు త్యాగమూర్తులు అయిన కొద్దిమంది కొందరు, వీరిని అసలు లక్ష్యం చేయలేదు వీరిమీద ఆశలుగూడా పెట్టుకోలేదు.

ఏదో లాంఛనం జరిగిపోయింది. అది జరిగిపోయిన నాటికి, వేటికి కాంగ్రెసు టిక్కెట్లకోసం దరఖాస్తు చేసిన వారు ఎత్తులు పై ఎత్తులు వేస్తున్నారు. చదరగం ఆట అరంభమయి కొంత సడిచింది. నడుస్తున్నది ఇంకాను

ముస్లింల ఎత్తులు

ఆర్థిక మంత్రి బ్రహ్మానందరెడ్డి గారు ఫిరంగిపురం నియోజకవర్గం మంచే పోటీ చేస్తున్నారు. కాబట్టి, గుంటూరు జిల్లాలోని ముస్లిం పోదరులు ఆ ఫిరంగిపురంలోనే అమీనాబాదు, మేడికొండూరు, కామిరెడ్డి, ఇలా చుట్టుప్రక్కలగల ఇత్యాది గ్రామాలలోని ముస్లిములందరినీ సమావేశపరచి, గుంటూరు పట్టణ నియోజక వర్గానికి శ్రీ ఎం.ఎ సలాంగారినే కాంగ్రెసు అభ్యర్థిగా ఖాయపరచ వలసినదిగా కోరుచూ, బ్రహ్మానందరెడ్డి గారికి, అల్లూరి, పళ్ళంరాజు, ముఖ్యమంత్రి గారలకు తంతులు పంపారు.

జిల్లాలోని మొత్తం 25 అసెంబ్లీ స్థానాలలో ఒక్కటి అయినా ముస్లిములకివ్వాలని వారి పట్టుదల! అంతే గాదు మరో విషయంగూడా ఉన్నది

జిల్లా మొత్తంమీదగల జనాభాలో వారు నూటికి పది మంది ఉన్నారు కాని, గుంటూరు 1 వ నియోజక వర్గంలో వారు నూటికి 5 మంది ఉన్నారట! (మొత్తం 80 000 మంది వీరిలో 16,000 ముస్లిము పోదరులు) కనుక ఈ అంశాలను గూడా తెలియజేస్తూ, మహమ్మదీయేతరుల చేత గూడా తెలిగ్రాములు పంపించారు వీరిలో ఫిరంగిపురం పంచాయితీ ఉపాధ్యక్షులు శ్రీ జోగిరెడ్డి, నరసరావుపేట, పురప్రముఖులు ప్రముఖ కాంగ్రెసువాది అయిన శ్రీ కాశీరామారావు ముఖ్యంగా చెప్పకోదగినవారు. వీరుగాక గుంటూరులో శ్రీ సలాంగారి విషయంలో ఖాయం కావటానికితగిన కృషి చేయటానికి ఒక కార్యాచరణ సంఘంగూడ ఏర్పడింది;

ఫిరంగిపురం నియోజక వర్గంలో ముస్లిములు కొంతవరకు అధిక సంఖ్యాకులుగాబట్టి. అక్కడ, బ్రహ్మానందరెడ్డి పోటీ చేస్తున్నారు. కాబట్టి, అచ్చటి ముస్లిములచేత, ఆ బ్రహ్మానందరెడ్డిగారినే శ్రీ సలాం గారికి గుంటూరు ఒకటి నియోజక వర్గంలో కాంగ్రెసు సీటును ఖాయం చేయమని అడగటంలో అర్థంలేకపోలేదు. దాని అంతర్యం హామవత్సర్వంవలె మహోన్నతమైనది, పసిఫిక్ మహాసముద్రంవలె మహాగంభీర మైనదీ అని అనటం అతియోశక్తిగాదు!

ఫిరంగిపురానికి గుంటూరు 1 కి ముడి

అయినా ఫిరంగిపురం సీటుకు, గుంటూరు 1వ నియోజక వర్గానికి ముడి పెట్టారంటే ఏమనుకోవాలి ? ఇంతకు ఇటు చేసి, అటు చేసి శ్రీ బ్రహ్మానందరెడ్డిని ముస్లిం పోదరులు ఇరకాటకంలో పెటారు! ఇది ఇంతకు తెలిసిన సంగతి.

శ్రీ సలాంగారికి సీటు ఖాయం చేయిస్తే, ఒక అవస్థ, అలా గాక అన్యథా అయితే మరో అవస్థ! ఈ రెండు అవస్థలను గురించి ఇతమిదమైన అంచనా వేసికొన్న తరవాత గాని ఫిరంగిపురం నియోజకవర్గంలో స్వతంత్రపార్టి వారు తమ అభ్యర్థిని ఖాయం చేయరు. అయినా ఇప్పటి వరకు అనుకొంటున్న పేరు శ్రీ జాగరమూడి చంద్రమౌళి గారిదే! వీరిని మంత్రి వర్గం ముఠా బలపరుస్తుంది! జిల్లాలో ఇంకా ఈ ముఠాలు ఉన్నవి.

ఏడాయినప్పటికి స్వతంత్రపార్టి ఎత్తులు, ఈ ఎన్నికలలో కాంగ్రెసు ఎత్తులకేం తీసిపోదనే చెప్పాలి. అవసరమయిన చోట, అవసరమైనట్లు ఈపార్టి జనసంఘ్‌తో ముఖ్యంగా ఒక మైత్రిక వస్తుంది. కాంగ్రెసును ఓడించటానికే. పరమశాయిందృష్ట్యా ఇది తప్పదు అంతేగాదు. గెలుస్తామనుకొన్న చోటనే, గెలువగల అభ్యర్థులను పెడుతుంది. పెట్టి ఓడిపోయినామనే మాట మాత్రం సాధ్యమైనంతవరకు రాకుండా చూసుకొంటుంది స్వతంత్రపార్టీ. ఇది వీరి ఎత్తు.

ఇంతకన్న మరో చిత్రం ఏమిటి అంటే ఒకే సీటుకు గుంటూరు 1, గుంటూరు, 2. మంగళగిరి' నత్తెనపల్లి వంటి నియోజక వర్గాలలో బదారుగురు దరఖాస్తులు పెట్టారు. ఒక్క సీటుకు ఇంత మంది కాంగ్రెసు టిక్కెట్టు కోసం దరఖాస్తు పెట్టారంటే వీరిలో ఏ ఒకరికి వచ్చినా, అంతల అభ్యర్థుల జనం వీరిని ఎదిరిస్తారు ఇంత మంది నడుం కట్టి పనిచేస్తే, లక్షలకు లక్షలు కుమ్మరిస్తే తప్ప ఆ అభ్యర్థి గెలవటం కష్టం.

కులతత్వాలు

రెడ్డిగారికి సీటు వస్తే, చౌదరిగారి ముఠాలు. అయనను వ్యతిరేకిస్తవి. వీరికి వస్తే వారూ అంతే చేస్తారు! మాయింటికివస్తే నీవేంతెస్తావ్, మీ ఇంటికివస్తే మాకేం పెడతావ్ అనే సామెత మన తెలుగు వారిలో అందులో మా గుంటూరు జిల్లా వారిలో బాగా సార్థక మవుతుందనటం సత్య దూరంగాదు.

కాగా అసలు విషయమేమిటంటే, కాంగ్రెసు అభ్యర్థులలో ఒకరిని ఒకరు వ్యతిరేకించుకుంటే, స్వతంత్రపార్టీ పని సులభం అవుచున్నది. ఇలా అయ్యేటట్లు చేసికొనటంలోనే ఆపార్టీ ప్రత్యేకత, విశిష్టత వ్యక్తం కాగలవు.

తెనాలిపార్లమెంటు సీటు

తెనాలి పార్లమెంటుసీటు, తెనాలి అసెంబ్లీసీటు. పొన్నూరుసీటు కలిసి ఒక యూనిట్‌గా ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. శ్రీ పాములపాటి అంకినీడు ప్రసాద్‌కు పార్లమెంటు సీటు ఇచ్చే పక్షంలో తెనాలి అసెంబ్లీసీటు శ్రీ వెంకట్రామయ్యకు, పొన్నూరు సీటు శ్రీ ప్రసాద్‌కు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. దానికంతటికముఖ్యకారణం రాష్ట్ర ఎన్నికల సంఘంలో ఒకరిద్దరు తప్ప సీనియరుడు శ్రీ జగ్గయ్య అభ్యర్థిత్వాన్ని బలపరచే వారు కాకపోవడమేనని తోస్తున్నది.

మహిళ అభ్యర్థిత్వం

జిల్లాలో ఏదో ఒక చోటయినా ఒకస్త్రీని అభ్యర్థిగా నిలబెట్టాలనేది కాంగ్రెస్ సంప్రదాయం ఒంగోలు నియోజక వరంలో పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. సి. కేశవరావు. భార్య శ్రీమతి సరోజినీదేవి అనే మరొక ఆమె దరఖాస్తులు చేశారు.

బాపట్ల నియోజక వర్గంలో శ్రీ మంతెన వెంకట్రాజుగారి కోడలు దరఖాస్తు పెట్టారు. బాపట్ల నియోజక వర్గంలో శ్రీ కృష్ణంరాజు అనే క్షత్రియ కార్యకర్తగూడా దరఖాస్తు పెట్టారు. ఫ్రంటు ప్రతినిధిగా శ్రీకృష్ణారెడ్డి కూడా ఇక్కడే దరఖాస్తు వేశారు. ఒంగోలు నియోజక వర్గం శ్రీకి ఇచ్చేట్లయితే బాపట్ల నియోజక వర్గంలో శ్రీ కృష్ణంరాజు, కృష్ణారెడ్డిల మధ్య ఉంటుంది. లేక ఒంగోలు పురుషులకుపోతే, బాపట్ల శ్రీ వెంకట్రాజుగారి కోడలుకు ఖాయం.

చీరాల

చీరాల నియోజక వర్గంలో శ్రీ పుగడకోటయ్యతో సహా 5 గురు అభ్యర్థులు కాంగ్రెస్ టిక్కెట్టుకోసం దరఖాస్తులు చేశారు. జిల్లా పరిశీలకులు బాపట్ల వచ్చినప్పుడు నియోజక వర్గంలోని 7 పంచాయితీలలో ముగ్గురు పంచాయితీ అధ్యక్షులు, ఒక్క మండల కాంగ్రెస్ తప్ప మిగిలిన మండల కాంగ్రెస్ సంఘాల వారందరూ యీ సారి శ్రీ కోటయ్యగారికి కాక సానికులలో ఎవరికైనా అభ్యర్థిత్వం ఇవ్వాలని అభ్యర్థించారు. శ్రీ కోటయ్యగారు కాక మిగిలిన దరఖాస్తుదారులు 4 గురు కలిసి తమలో ఏ ఒక్కరికి టిక్కెట్టు ఇచ్చినా అ 4 గురు కలిసి కట్టుగా పనిచేసు కొంటామని పరిశీలకులకు దరఖాసు ఇచ్చారు.

ఈ నియోజక వర్గంలో కమ్యూనిస్టులు, స్వతంత్రపార్టీ వారు ఎన్నికల ఏర్పాటు కుదుర్చుకొని కాంగ్రెస్‌తో ముఖాముఖి పోటీ చేసే అవకాశమున్నది.

అక్టోబర్ మొదటి వారంలో బాలల దినోత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్ 12

మహాత్మా గాంధీ జన్మదినం సందర్భంగా ఎప్పటిమాదిరిగానే అక్టోబరు 1 వ తేదీనగాని లేక 2వ తేదీనగాని లేక వీలునుబట్టి ఆవారంలో ఏదో ఒక రోజునగాని బాలల దినోత్సవం, జాతీయ పర్వదినంగా 1923వ సంవత్సరంనుండి ప్రతియేటా జరుగుతున్నట్టుగానే యీ సంవత్సరం కూడా జరుపబడుతుందని భారత శిశు సంక్షేమ సంఘంవారు ప్రకటిస్తున్నారు డాక్టరు అనిబిసెంటు భాల్కంజీ బారిల దినోత్సవాలు, ప్రపంచబాలల దినోత్సవం కూడా అదే తేదిన జరుగుతాయి కాబట్టి వీటన్నిటిని పురస్కరించుకొని బాలల అభివృద్ధికై ఇతోధికంగా ప్రచారం జరుగునట్లుగా యీ ఉత్సవాన్ని జరుపాలనివారు విజ్ఞప్తి చేశారు.

గాంధి అడుగుజాడలలో ఆచార్య బావే

శ్రీ కాళేశ్వర్రావు ప్రసంగం

హైదరాబాద్, సెప్టెంబరు 12

హైదరాబాద్ నగరమంతటి బెరిన్ నగరంపై రెండు కూటాల మధ్య ఎడతెగని పోరాటం జరుగుతున్నది. ఈ నగరాన్ని కబళించటానికి ఉభయులూ తాపత్రయ పడుతున్నారు లేక దాని వల ప్రపంచపం గ్రామమే తటస్థించవచ్చు"అని శాసన సభా సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నిన్న గాంధి విజాన మందిరంలో జరిగిన ఆచార్య వినోబా భావే జన్మదినోత్సవ సందర్భంలో ఉద్ఘాటించారు.

మహాత్మాగాంధీ అడుగుజాడలలోనే ఆచార్యవినోబాభావే నడుస్తున్నాడని శ్రీ రావు అన్నారు.

భారతదేశంలో ధర్మంఅనేదిఉన్నదనీ, ఇది ధర్మభూమి అని అన్నారు.

"ఉదయభాను" తెలుగు మాస పత్రిక

హైదరాబాద్, సెప్టెంబరు 12

శ్రీ వల్లపు రెడ్డి సంపాదకత్వంలో "ఉదయ భాను" అనే తెలుగు సాహిత్య మాస పత్రిక వచ్చే అక్టోబర్ నుంచి వెలువడ గలదని తెలుస్తున్నది.

పంజాబు సమస్యపై దృఢమైన వైఖరి

—:(o):—

అవసరమని జనసంఘ కార్యదర్శి శ్రీ జోషి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12

పంజాబు సమస్యపై ప్రధాని నెహ్రూ దృఢమైన వైఖరిని అవలంబించవలసి ఉంటుందని భారతీయ జనసంఘ కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషి వేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

పంజాబు ద్విభాషా రాష్ట్రంకాబట్టి యీ రాష్ట్రాన్ని భౌతికంగా విభజించడం అసాధ్యమన్నారు.

హిందూ మహాసభ సమావేశానికి జనసంఘం అనుకూలంగా లేదనీ హిందువులు, హిందువులు కానివారు అనే దృష్టి పనికిరాదన్నారు.

గ్రామ స్థాయిలో మినహా తారాసింగ్‌కు ఎలాంటి పలుకుబడి లేదన్నారు తారాసింగ్ కోరే సిక్కు రాష్ట్రం కేవలం మతైకమయినదని అన్నారు

ఈ రోజుల్లో అయిన దానికీ, కాని దానికి నిరాహార దీక్షలు సాగించడం ఒకఫ్యాషన్‌కింద తయారైందన్నారు శ్రీ జోషి.

ఎన్నికలలో జన సంఘం ఇతర పక్షాలతో ఎలాంటి పొత్తు కుదుర్చుకోదనీ, కొన్ని చోట్ల మాత్రం కొన్ని ఏర్పాటు చేసుకొంటుందనీ అన్నారు. కమ్యూనిస్టులతోకాని ముస్లింలతోకాని అసలే చేతులు కలపదన్నారు.

250 పార్లమెంటు సానాలకు 1400 శాసన సభా స్థానాలకు జన సంఘం పోటీ చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 110 శాసనసభా స్థానాలకు 15 పార్లమెంటు స్థానాలకు పోటీ చేయగలదన్నారు.

కృష్ణమీనన్ నిన్నటి ప్రసంగాన్ని ప్రస్తావించి అర్థలేకుండా అయనజన సంఘాన్ని ఇతర పక్షాలను విమర్శించారని అన్నారు.

గణతంత్రి పరిషత్తుతోటి, ముస్లిం లీగ్ తోటి ఎన్నికలపొత్తు కుదుర్చుకొన్నకాంగ్రెస్ జనసంఘం,స్వతంత్ర పార్టీలపై విమర్శలు చేయడం హాస్యాస్పద మన్నారు

నెహ్రూపై కూడా జన సంఘ అభ్యర్థి ఒకరు పోటీ చేయగలరని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు ఉత్తర ప్రదేశ్‌లనే 75 పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తామన్నారు

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కనుక అధ్యక్ష స్థానానికి మళ్ళీ నిలబడితే వారిని తప్పకుండా బలపరుస్తామన్నారు.

కృష్ణమీనన్‌పై మాత్రం తప్పకుండా పోటీపెడతామన్నారు జన సంఘం తప్పమరే ఇతర పార్టీకూడా కృష్ణమీనన్‌పై పోటీచేయలేదన్నారు

నవంబరు 16 నుంచి 19 వరకు జన సంఘ కేంద్ర కార్యవర్గ సమావేశం వారణాసిలో జరుగుతుంది.

బెల్గ్రేడ్ మాస్కో చర్చల విశేషాలు

(1 వ పేజీ తరువాయి)

సమావేశమని అక్కడ కొన్ని విచారాలు ఏర్పడ్డట్టు చాలా అతిశయోక్తులు ప్రచారమయ్యాయని అన్నారు. నిరయాలు ఎక్కువ భాగం కమిటి సమావేశాలలోనే గెకొనటం జరిగినదని అన్ని ప్రతినిధి వరాలవారు వలస రాజ్యాల సమస్యకి అధిక ప్రాధాన్యత నిచ్చాయని ప్రపంచ శాంతి యుద్ధం నిరాయుధీకరణ సమస్యలకు అధికప్రాముఖ్యంఇచ్చి ఉండవలసిన దని తమ అభిప్రాయమని అయన అన్నారు.

కెన్నెడీ, కృశ్చేవ్‌లకు సమావేశం చేసిన విజ్ఞప్తి పత్రాన్ని తాము, ఘనా అధ్యక్షుడు ఎన్‌క్రూమా కలసి మాస్కోకు తీసుకొని వెళ్ళాలనే విషయంలో అభిప్రాయి భేదాలు వచ్చాయన్న వార్తను ప్రధాని ఖండించారు. బిల్గ్రేడ్ లో తాము ఒక ప్రకటనచేస్తూ "నేనుసమావేశం ప్రతినిధిగా మాస్కో వెళ్ళటం లేదు. చాలారోజులక్రితమే నిర్ణయించిన కార్యక్రమం ప్రకారంవెడుతున్నాను అని అన్న విషయం విలేకరులు ప్రధాని దృష్టికితేగా డాకర్ ఎన్‌క్రూమాతో కలిసి వెళ్ళటానికి తాము నిరాకరించలేదని నిజానికితామిదరూ మాస్కోకుఒకేసమయానికి చేరామని అయన అన్నారు. కృశ్చేవ్‌తో తాము జరిపిన సమావేశంలో ఎన్‌క్రూమా కూడా వచ్చి చేరారు తర్వాత ఘనా అధ్యక్షుడు యాల్టాలలో ఉన్న తమ కుటుంబాన్ని కలుసుకోటానికి వెళ్ళిపోయారు.

నిజామాబాద్‌లో 12 వేల కదుళ్లుగల నూలు మిల్లు

త్వరలో ప్రారంభం కాగలదని ముఖ్య మంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నిజామాబాద్, సెప్టెంబరు 12

నిజామాబాదు జిల్లాలో త్వరలోనే 12 వేల కదుళ్లను తయారు చేయగల నూలు మిల్లును నెలకొల్పబోతున్నట్టు ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య మొన్న ఇక్కడ వెల్లడించారు.

సారంగపూరులో త్వరలోనే సహకార రంగంలో చక్కెర ఫ్యాక్టరీని నెలకొల్పుతున్నట్టు కూడా వారు వెల్లడించారు ఈ ఫ్యాక్టరి నిర్మాణానికి ఒక కోటి 40 లక్షలు ఖర్చవుతుందన్నారు.

బోధన్ చక్కెర ఫ్యాక్టరి లో ఉత్పత్తి రెట్టింపయిందనీ, రాబోయే సీజనుంచి యీ ఫ్యాక్టరీలో 5 వేల టన్నుల చెరుకుగడలను అడించగలమనీ అన్నారు.

వ్యవస్థిక్ ఇంస్టీట్యూట్‌లో మొన్నజరిగిన యీ నెలకు వ్యవసాయ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు

ధాన్యం మిల్లు సంఘ అధ్యక్షుడు శ్రీ శాయిరెడ్డి స్వాగతం చెప్పారు. అనేక సంఘాల తరఫున ముఖ్య మంత్రికి, వ్యవసాయ మంత్రికి పుష్పమాలలు వేశారు.

శ్రీ రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ ధాన్యం బదులుగా ఇతర రాష్ట్రాలకు బియ్యాన్ని దిగుమతి చేసుకోవలసినందిగా కేంద్రాన్ని కోరుతున్నామనీ, ఇలా జరిగితే బియ్యం మిల్లులలో పనిచేసే కార్మికులకు పనిపాటులు లభించగలవనీ అన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల సంఘ సమావేశం

(1వ పేజీ తరువాయి)

మంత్రివర్గ పక్షీయుల అభ్యర్థులకి హెచ్చు స్థానాలు నిధారణ చేసినట్టు స్పష్టమవుతున్నదని కూడా ఆ ప్రముఖ కాంగ్రెస్ నాయకుడన్నారు.

వేరొక కార్యకర్త యీ పరిస్థితిని గురించి వివరిస్తూ, దరఖాస్తు చెసిన వారిలో కాంగ్రెస్‌పామాణిక యోగ్యతలు కలవారు హెచ్చుగా ఫ్రంటు పర్గియులేనని, మండల కాంగ్రెస్ సంఘాలు చాలా భాగం ఫ్రంటు అభ్యర్థులకే అనుకూలంగా సాక్ష్యమిచ్చాయని జిలా పరిశీలకుల నివేదికలు కూడా చాలామటుకు వారిది అనుకూలంగా ఉన్నాయని అన్నారు

కేంద్ర ఆరోగ్యమండలి సిఫారసులు

(1వ పేజీ తరువాయి)

దలో అమలు చేయాలన్నారు

ఆయుర్వేద వైద్యంలో పోసుగ్రాడ్యుయేట్ స్థాయిలో శిక్షణ ఇచ్చేందుకు తగిన సదుపాయాలు కల్పించాలన్నారు.

ఆయుర్వేద వైద్యంలో పరిశోధనలు జరిగేందుకు కేంద్ర సహాయం లభించాలనీ, ఆయుర్వేద వైద్యులు సహకారాన్ని పొందాలనీ కూడా తీర్మానించారు.

కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి కర్మార్కర్ రాష్ట్ర ప్రతినిధులను ముందుగా కేంద్రానికి పంపాలని కోరారు

ఈ సంఘ మరుసటి సమావేశం బొంబాయిలో డిసెంబరులో జరుగుతుంది.

రోటరీ క్లబ్ సమావేశం

హైదరాబాదు, సెప్టెంబరు 12

హైదరాబాదు రోటరీక్లబ్ సమావేశం యీ నెల 18 న లేక 20 వ తేదిన జరుగుతుంది.

హోమర్ షెల్‌కు షోంబీ ఆహ్వానం

ఎలిజబెత్‌విల్ సెప్టెంబరు 12

వెంటనే కటాంగాకు రావలసినదిగా బిన రాజ్యసమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్ షెల్డ్‌ను ఆహ్వానించానని అధ్యక్షుడు శ్రీ చోంబీ తెలిపారు అన్నారు

కాంగో ప్రధాని సిరిల్ అడౌలాను కలవటానికి లియోపాల్డ్‌విల్ వెళ్ళనని అయనను ఇక్కడికి రావలసిందిగా కలవటానికి సిద్ధమేనని శ్రీ చోంబీ అన్నారు హామర్ షెల్డ్‌ను కలవటానికి లియోపాల్డ్‌విల్ రావలసినదిగా నమితి నుంచి ఆహ్వానం వచ్చినదన్నవార్తను శ్రీ చోంబీ ఖండించారు

హెచ్.ఎస్.సి. పరీక్షలు

హైదరాబాద్ సెప్టెంబర్ 12

తెలంగాణా ప్రాంతంలో హెచ్ ఎస్ సి సెకండరీ ఉన్నత పాఠశాల పరీక్షలు 1961 అక్టోబర్ 9వ తేదీ నుండి జరుగుతాయి పాఠశాలలద్వారా దరఖాస్తులు పంపిన అభ్యర్థుల హాలు టికెట్లు అయా పాఠశాలలకు పంపిణీ చేయబడతాయి అభ్యర్థులు తమ విద్యా సంస్థలనుండి హాలు టికెట్టు పొందే ఏర్పాటులు తమే చేసుకోవాలి అభ్యర్థులకు నేరుగా హాలు టికెట్లు పంపబడవు

Myers or Mysore

సర్వీస్ డిపో

స్థానిక వినియోగదార్లు పంపుల రిపేర్లకొరకు
క్రింది చిరునామాయందుగల మా డిపోను సంప్రదించగలరు:
2670-74 మాస్ మండీరోడ్ సికిందరాబాద్ (ఆం ప్ర)
డిపో ప్రతినిధి: శ్రీ ఆర్ రామస్వామి

CHINA HILGIRIS LAMSA Chocolate Tea FINE FLAVOUR BEST COLOUR CHOCOLATE TASTE SPECIAL BLEND

మంచి రుచికి సువాసనకు
లంసా
చాకొలేట్ టీని
లాసా
స్పెషల్ టీని
ఎల్లప్పుడు
ఉపయోగించండి
చైనా నీలగిరి టీ
ఎంపోరియం
మొజంజాహిమార్కెట్
హైదరాబాద్

CHINA HILGIRIS Lasa Special Tea BEST TRADE MARK

శిశువులకు అమూల్ పాల ఆహారమును
డాక్టర్లు ఆమోదించారు

Amul

మీ బిడ్డకొక
పత్యేకతవుంది...
అలాగే అమూల్

పసిపిల్లల పాల ఆహారం

ASP/ABF-17

'ఆస్ప్రో' వేసుకోండి
రొంప నుండి స్వస్థత పొందండి

రొంప లేక జ్వరముతో చలికుదుపు చికాకు చిహ్నములు కనపడగానే 'ఆస్ప్రో' వేసుకోండి మీరు రొంప జ్వర లక్షణములు పోయినట్లు చూస్తారు. మీకు అద్భుతముగా ఉపశమనము కలుగుతుంది కాని తరువాత కలిగే మందకొడితనము లేక నిస్త్రాణ ఉండదు. 'ఆస్ప్రో' నొప్పిని, తలనొప్పిని రొంప మరియు ఫ్లూలను మరియు ఒళ్లు నొప్పులను పోగొట్టుతుంది.

స్వస్థత పొందండి!

మరల నిజముగా స్వస్థత పొందండి!

నిదర్శనము యిదిగో

నొప్పిని పోగొట్టి, జ్వరమును తగ్గించే మందునను అన్నిటిని పరిశోధనలు జరిపే శాస్త్రజ్ఞులు పరీక్షించేరు. ప్రత్యేక గుణములుగల ఒక మందును వారు ఎన్ని చూపించేరు. అది మిమ్మల్ని హాయిగా, తాజాగా మరియు చాపాకుగా ఉంచుతుంది. అదే 'ఆస్ప్రో'!

ASPRO

నికొలస్‌వారి తయారు

వెంటనే గుణము కలిగించే మందును వెనకా ముందూ చూడక వేసుకోండి!

'ఆస్ప్రో' చేకూర్చే ఆరోగ్యము పొందండి
హాయిగా - తాజాగా - హుషారుగా ఉండండి

AS.111 TEL

గొప్ప వేలం

చిక్కడపల్లిలో నీమ్‌కార్ బిల్డింగ్ ఎదుట నున్న ఒక ప్లాటు. 8 మల్లెలు, పొజిషన్‌లో నవా కొత్తగా నిర్మించబడిన 3 ఇంగ్లాలు, 1961 సెప్టెంబరు 17వ తేదిన ఆదివారం బాదు ఉదయం 10 గంటలకు, అదే రోజున సాయంత్రం 5 గంటలకు, హిమాయత్‌నగర్(అశోక నగర్ క్రాస్‌రోడ్స్) లో కంట్రాక్టర్ శాలారామ్ వారి ప్లాటును అమకొని ఉన్న ప్లాటు వేలం వేయబడును.

ఎస్టేట్ ఆక్షనీర్స్
ఫోన్ : 34969

ఆర్. 2845

పబ్లిక్ నోటీసు

బచ్చు శ్రీనివాస్‌రావు అనే పేరు గల నేను ఇందుమూలముగా అందరికిని తెలియజేయుటయేమనగా—శ్రీ బచ్చు లింగయ్య, వీరంటి వీరేశంగార్లు మెసర్సు బచ్చు లింగయ్య అండ్ సన్సు అను పేర సికిందరాబాదు జనరల్ బజారులో జరుపుచున్న కాగితముల స్టేషనరీ వ్యాపారములో నేను భాగస్వామ్యము కలిగియున్నాను. ఇప్పుడు 1961 సెప్టెంబరు 13వ తేదీనుండి నేను మేజరుమ అయినందున తేదీ లగాయతు నేను సదరు వ్యాపారసంస్థలో భాగస్థుడనుగా వ్యవహరించుటకు నిశ్చయించుకొన్నాను

11 సెప్టెంబరు 1961

(ద) బచ్చు శ్రీనివాస్‌రావు

శివ వారం!
ఏ. బి ఎమ్ వారి
* ఛాయ *
ప్రభాత్ - హైదరాబాద్
2-45, 6-15, 9-30.

ప్రకటన

హాకాఫారము గచ్చిబౌలీలో సుమారు (412) నాలుగు వందల పన్నెండు. బ్యాగుగా కాతలో ఉన్న చింతచెట్లు, తేది 16 సెప్టెంబరు, శనివారము పగలు 2 (రెండు) గంటలకు, హాకాఫారము ఆవరణములో వేలము వేయబడును,

వేలము నిబంధనములు మరియు తదితర విషయములు, సూపరింటెండెంటు, పశుసంవర్ధన పాలకేంద్రము, రాజేంద్రనగరు ఆఫీసులో కనుగొనవచ్చును లేక ఫోను నెం. 5543 నుండి పొందవచ్చును,

(సం)
సూపరింటెండెంట్, కాటిల్ బ్రీడింగ్ అండ్ డెయిరీఫారం,
రాజేంద్రనగర్, హైదరాబాద్

యుద్ధ విరమణ శ్రేణిపై పాకిస్తాన్ సైనిక సమీకరణ

వెట్టి చాకిరితో విమానాశ్రయ నిర్మాణం జరుగుతున్నట్లు వెల్లడి

జమ్మూ, సెప్టెంబర్ 12

ఆక్రమిత కాశ్మీర్‌లో పాకిస్తాన్ సైనికసమీకరణ చేస్తూ నిర్బంధంగా ప్రజలచేత విమానాశ్రయాలనునిర్మిస్తున్నదని బైంబర్ ప్రాంతంలోని కంజ్ రూర్ గ్రామానికిచెందిన కాందిశీకుడు వెల్లడించాడు.

యుద్ధవిరమణ రేఖ దాటి జాంబీ ప్రాంతం నుండిభారత్ పరిహద్దులో ప్రవేశించినతుడుతనకుతానేపోలీసులకు పట్టుబడి అరెస్టయాడు.

అబ్ నూర్ మేజిస్ట్రేటుముందు ఇతనిని హాజరుపరచారు.

ప్రాణాన్ని ఒడ్డియైనా భారత దేశంలో ప్రవేశించటానికి అక్కడి అల్పసంఖ్యాకుల దుస్థితే కారణమనీ పత్రికలవారితో మాట్లాడుతూ అన్నాడు.

దేశ విభజనానంతరం నిర్బంధం మీద బాలామంది ఇస్లామ్‌మతం స్వీకరించవలసివచ్చిందనీ అందులో నిమ్నజాతి తరగతులవా రెక్కువనీ అలాగే తానుకూడా తన ఆరవఏట ఇస్లామ్ స్వీకరించానని. అప్పటి నుంచీ తన పేరు మహమ్మద్ దిన్ అయిందనీ తెలిపాడు

నిమ్నజాతి తరగతుల వారికి ఎవ్వరికీ భూములు ఇవ్వలేదనీ కొద్ది భూవసతిగల రైతులనుండి అభూములను లాక్కొని ముస్లింలకుఇచ్చారనీ తెలుపుతూ ఆక్రమిత కాశ్మీర్‌లోని అల్పసంఖ్యాక వర్గాలవారి ప్రాణాలను రక్షించవలసిందిగా అధికారులను కోరాడు.

సరిహద్దుల్లో శాంతి రక్షణ

తూర్పు జర్మనీదేనని సోవియట్ రాయబారి ప్రకటన

బెర్లిన్, సెప్టెంబరు 12

తూర్పు బెర్లిన్ సరిహద్దున శాంతి భద్రతలు సంక్షుంభితం కావడం, బాధ్యతలు తూర్పు జర్మనీ వహిస్తున్నదనీ లేవంటూ బెర్లిన్‌లోని సోవియట్ రాయబారి మైకేల్ పెర్వుఖిన్ నిన్న యిక్కడ అన్నారు

బెర్లిన్ సమస్యపై పాశ్చాత్య రాజ్యాలు అగస్టు 26వ తేదీ పంపిన అధికారిక పత్రాలకు సంబంధించి జరాబులో వారు పై విధంగా పేర్కొన్నారు.

నగరంలో నేడు

సాయంకాలం 7.30 గంటలకు బైరాబాద్ రిల్వే గేటు వద్ద రాత్రి 9 గంటలకు గులార్ హౌజ్ వద్ద అఖిల భారత జన సంఘ కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషి బహిరంగ సభలలో ప్రసంగిస్తారు.

చేనేత పరిశ్రమకు చీరెలు, ధోవతులు

కాంగ్రెసు ఎన్నికలప్రణాళికలో స్పష్టం చెయ్యాలని శ్రీ ప్రగడకోటయ్య సూచన

హైదరాబాదు, సెప్టెంబరు 12

చీరెలు పరిశ్రమతో పోటీచేయగల తాహతు కల్పించేందుకు చీరెల ధోవతుల ఉత్పత్తిని చేనేత పరిశ్రమకు కేటాయించే విషయంలో పారి దృష్టిధమేమిటో ఎన్నికల ప్రణాళికలో పొందుపరచాలని ఆంధ్ర చేనేత కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిని కోరారు.

దేశవ్యాప్తంగా వున్న చేనేత పారిశ్రామికులందరూ, వలురాష్ట్ర ప్రభుత్వాల వారూ చీరెల ధోవతుల ఉత్పత్తి చేనేత పరిశ్రమకే పరిమితం చేయాలని ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసినా కేంద్ర ప్రభుత్వం పెడచెవిని పెటిందని గూడా శ్రీ కోటయ్య తెలియజేశారు

తమ భవిష్య తేమిటో తెలియగలందులకై, ఈ విషయంలో కాంగ్రెస్ పారి దృక్పథాన్ని చేనేత పారిశ్రామికులు తెలియ గోరుతున్నారనీ వ్యవసాయదారుల తరవాత సంఖ్యలో చేనేత పారిశ్రామికులే లెక్కకు వచ్చేవారనీ వీరు తెలియజేశారు.

ధనిక స్వాములచే నడపబడుతున్న 400 బట్టల మిల్లుల కోసమని 2 కోట్ల చేనేత పారిశ్రామికుల ప్రయోజనాలను విస్మరించటం దేశానికి క్షేమంకాదని శ్రీ కోటయ్య నూచించారు

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక పరిశీలిస్తున్న ఉపసంఘం దృష్టికి యీ విషయం అందజేయాలని గూడా వీరు సూచించారు.

పంజాబీ సమస్య

రాజీకి పాటియాలా మహారాజా కృషి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12

పంజాబీసమస్యపై రాజీకి పాటియాలా మహారాజా యింకా ప్రయత్నిస్తూనే ఉన్నారు రెండు రోజుల క్రితం వారు అమృతసర్ వెళ్ళి గత సాయంత్రమే రాజధానికి తిరిగి వచ్చారు. తిరిగివచ్చటంతోనే వారు మాలి చంద్రశేఖర్ యితర సిక్కు నాయకులతోనూ చర్చలు జరిపారు

పంజాబీసమస్య పరిష్కారానికి కొన్ని కొత్తసూచనలు చేస్తూ ప్రధాని నెహ్రూకు పాటియాలా మహారాజా ఒక లేఖ వ్రాసినట్లు తెలుస్తోంది.

అణాఖరీదు ఆరుపైసలు కాదు

అలహాబాద్ సెప్టెంబరు 11

అణాకు ఆరువయాపైసలు కాదనీ 6.25 పైసలని అలహాబాద్ హైకోర్టు నిన్న ఒక తీర్పులో తెలియజేసింది

ఒక కాన్పూరు వ్యాపారి అమ్మకంపన్ను వసూలుచటం 1958 పై చేసిన రిట్ దరఖాస్తును త్రోసివేస్తూ పై విధంగా తీర్పిచ్చారు.

కమ్యూనల్ జి. ఓ. అమలు విధానం

ప్రభుత్వ వివరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 12

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల జారీచేసిన కమ్యూనల్ జి. ఓ. ను వివరిస్తూ, ఉద్యోగాల ప్రమోషను, కేటాయింపులూ మూడు సంవత్సరాలకాలం యథాతథంగా ఉంచి అప్పటికి వెనుకబడిన తరగతుల అభ్యర్థులు లభించికపోతే అప్పుడు సర్వీస్ కమీషనీ పరీక్షలలో నిలిచినవారికి ఈ పదవులు ఇవ్వగలమన్నారు.

జునాగడ్ జిల్లాలో 7 గురి మరణం

అధికవర్షాల కారణంగా

రాజ్‌కోట్, సెప్టెంబరు 12

కుండపోతగా కురిసిన కారణంగా నుళ్ళు తిరిగి నిర్వహించిన ప్రవాహంలో కొట్టుకుపోయి 7 గురూ ఇల్లు కూలి ఇదరూ జునాగడ్ జిల్లాలో మరణించినటు తెలుస్తున్నది

నాగమతి, రంగమతి నదుల ప్రమాదం

జామనగర్, సెప్టెంబర్ 12

నాగమతి, రంగమతి నదుల వరదల ప్రమాదానికి గురియయ్యే ప్రాంతాల నుంచి జనాన్ని మరక్షిత ప్రాంతాలకు తరలించటం జరిగింది

ఇంతవరకూ ఈ ప్రమాదంలో మరణించినవారి సంఖ్య తెలియరాలేదు వల్లవ ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.

ఇది ప్రకటన మాత్రమే ప్రాస్పెక్టస్ కాదు

ఈ కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీసులోనూ బ్యాంకర్ల వద్దనూ, క్రింద నుదహరించిన అండర్ రైటర్స్, బ్రోకర్ల వద్దనూ లభ్యమయ్యే ప్రాస్పెక్టస్ ప్రాతిపదికగా దరఖాస్తులు కోరబడుతున్నవి ప్రాస్పెక్టస్ ప్రతినీ అందులో అత వర్సీ పత్రాలను రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (మహారాష్ట్ర)కు నమోదు నిమిత్తం దాఖలు చేయబడినవి

ఈ ఇష్యూ నిమిత్తం కేంద్ర ప్రభుత్వానుమతిని పొందాము. 18, ప్రిన్సెస్‌స్ట్రీటు, బొంబాయి-2 లోగల ఈ కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీసులో దాని ప్రతిగలదు కావలసిన వారు తనిఖీ చేయవచ్చును అనుమతి ఇస్తూ ఈ కంపెనీ ఆర్థిక స్థోమతును గురించిన బాధ్యతను కాని ఇందు దహరించబడిన అంశాల వెలిబుచ్చిన అభిప్రాయాల నిర్దుష్టతను గురించి కాని కేంద్ర ప్రభుత్వం బాధ్యత స్వీకరించ లేదని తెలుసుకోవాలి. వాటాల కొటేషన్లను ప్రకటించడానికి అనుమతి ఇవ్వమని కోరుతూ బొంబాయి స్టాక్ ఎక్స్ ఛేంజికి దరఖాస్తును దాఖలు చేయబడుతుంది.

1961 సెప్టెంబర్ 11 నుంచి 1961 సెప్టెంబర్ 19 వరకూ బ్యాంకింగ్ గంటలలోపల చందాల జాబితా లభ్యమవుతుంది

ఆఫ్ఘన్స్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్

(కంపెనీలచట్టం 1956 క్రింద నమోదయినది)

అథరైజ్డ్ కాపిటల్:

రు 100 చొప్పున 1,00,000 ఈక్విటీ వాటాలు రు. 1 00,00,000

ఇష్యూడ్ కాపిటల్:

రు. 100 చొప్పున 25,000 ఈక్విటీ వాటాలు: మొత్తం విలువ రు. 25,00,000

సబ్‌స్క్రైబ్డ్ కాపిటల్:

రు. 100 విలువగల 3405 ఈక్విటీ వాటాల మొత్తాన్ని సబ్‌స్క్రైబ్ చేసివారు సబ్‌స్క్రిప్షన్ మొత్తాన్ని చెల్లించివారు. రు. 3 40,500

సబ్‌స్క్రైబ్ చేయడానికి అంగీకరించిన పెట్టుబడి:

రు. 100 విలువగల 9345 ఈక్విటీ వాటాలను సబ్ స్క్రైబ్ చేయడానికి డైరెక్టర్లు వారి బంధువులు అంగీకరించివారు. రు. 9,34 500

ప్రజలకు జారీ చేసిన సబ్‌స్క్రిప్షన్:

రు. 100 విలువగల 12,250 ఈక్విటీ వాటాలను ప్రజల సబ్‌స్క్రిప్షన్ నిమిత్తం జారీ చేసివారు. రు. 12,25 000

రు. 25,00,000

ప్రజలకు జారీ చేసిన వాటాల మొత్తాన్ని ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ అండర్ రైట్ చేసినది.

ఈ క్రింది విధముగా చెల్లించ బడాలి:

దరఖాస్తు పైన రు 25 ప్రతి ఒక్క వాటాకు

కేటాయించిన అనంతరం రు. 25 ప్రతి ఒక్క వాటాకు మిగిలిన రు. 50 మొత్తాన్ని డైరెక్టర్లు నిర్ణయించిన రీతిని చెల్లించాలి.

కేటాయించిన తేది నుంచి 4 నెలల లోపల వాటా సర్టిఫికేట్‌ను జారీ చేస్తారు

కనీసం 5 వాటాలకైనా దరఖాస్తు పెట్టుకోవాలి

డైరెక్టర్ల మండలి

1. శ్రీ అబ్దుల్లా భాయి ఫిదా అలీ, (అధ్యక్షుడు) పారిశ్రామిక వేత్త, పేపర్ మర్చంట్, 12-14 మీర్దా వీధి, బొంబాయి 2.
   (అ) ది సిహోర్ ఎలక్ట్రిక్ సప్లై కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ అధ్యక్షుడు
   (ఆ) స్టాండర్డ్ పెయింట్ అయిల్ అండ్ కలర్ కంపెని ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్
   (ఇ) పావాపాయిజీపూర్ ఎలక్ట్రిక్ సప్లై కంపెనీ లిమిటెడ్.
   ఈ క్రింది సంస్థలకు డైరెక్టర్:
2. లెఫ్టినెంట్ కమాండర్, హాజ్ హైనెస్ ఇఖ్బాల్ మొహమ్మద్ ఖాన్, (పాల్సాపూర్ వదాబు) పారిశ్రామిక వేత్త. న్యూకఫే పారేడ్, కొలాబా బొంబాయి 5.
   అ. ఏషియన్ కేబుల్స్ కార్పొరేషన్
   ఆ. ఇండియన్ అల్యూమినియం కేబుల్స్ లిమిటెడ్
   ఇ. ఇండియన్ రబ్బర్ రీజెనరేటింగ్ కంపెనీ లిమిటెడ్
   (ఈ) బిజినెస్, క్రెడిట్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్.
   (ఉ) మెటల్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్
   (ఊ) అమర్ పైనాన్స్ (బొంబాయి) ప్రైవేట్‌లిమిటెడ్
   (ఋ) చితల మగర్ వర్క్స్ లిమిటెడ్
   (ౠ) పాలాన్‌పూర్ వెజిటబుల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
   (ఌ) పాలిమార్ బిస్కట్స్ ప్రైవేట్ లిమిటెడ్
   (ౡ) ముక్తబా జామియా లిమిటెడ్
   ఈ క్రింది సంస్థలకు డైరెక్టర్:
3. శ్రీ హిమత్‌లాల్ వర్జీవన్ గాంధి, పారిశ్రామికవేత్త, వ్యాపారి, జ్యోతివదన్, నేతాజి సుభాష్ రోడ్. మెరీన్‌డ్రైవ్. బొంబాయి
   (అ) అశోక్ పేపర్ మిల్స్ లిమిటెడ్
   (ఆ) హిందుస్తాన్ వైర్స్ లిమిటెడ్
   (ఇ) కలకత్తా పేపర్ డిపాజిట్ కంపెనీ లిమిటెడ్
   (ఈ) దేవకరన్ నంజీ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ లిమిటెడ్
   (ఉ) దేవకరన్ నంజీ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్
   (ఊ) న్యూపెటీ ఆఫ్ బొంబాయి మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్
   (ఋ) గుజ్జాపూర్ కజోరా కోల్ మైన్స్ లిమిటెడ్
   (ౠ) ఇండస్ట్రియల్ అండ్ ఫ్యూడెన్షియల్ ఇన్‌వెస్ట్‌మెంటుకంపెనీ లిమిటెడ్
   (ఌ) రోహన్ అండ్ పల్ప్‌అండ్ పేపర్ మిల్స్ లిమిటెడ్
   (ౡ) అగ్రో కెమికల్స్ అండ్‌ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
   క్రింది కంపెనీలకు డైరెక్టర్:
   1. న్యూస్‌ప్రింట్ ట్రేడింగ్ అండ్ డిస్ట్రిబ్యూటింగ్ కార్పొరేషన్ లిమిటెడ్.
   2. దిస్టాండర్డ్ పెయింట్, అయిల్ అండ్ కలర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.
4. శ్రీ ఫిదాహుస్సేన్ అబుల్లా భాయి (మానేజింగ్ డైరెక్టర్) పారిశ్రామిక వేత్త, పేపర్ మర్చంట్ 18, ప్రిన్సెప్ వీధి బొంబాయి 2.
   (కంపెనీల చట్టం (1956) నిబంధనలను పురస్కరించుకొని ఈయనను డైరెక్టరుగా నియమించారు. కేంద్ర ప్రభుత్వం అనుమతి పొందవలసి వున్నది.)
5. శ్రీ శశాంక్ బాలచంద్ర గర్వారె, వారిశ్రామిక వేత్త. కపోర్ మహల్. నేతాజి సుభాస్ రోడ్, బొంబాయి.
   క్రింది సంస్థలకు డైరెక్టర్:
   1. గర్వారెపైనాన్స్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్
   2. గర్వారె మోటర్స్ అండ్ ఇంజనీర్సు ప్రైవేట్‌లిమిటెడ్
   3. గర్వారె ఫిలమెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్
   4. గర్వారె బాటన్ పెల్ట్ ప్రైవేట్ లిమిటెడ్.
   5 ప్లాస్టిక్స్ ప్యాకింగ్ ప్రైవేట్ లిమిటెడ్
6. శ్రీ మొహమ్మద్ హుస్సేన్ అబ్దుల్లా భాయి — ది స్టాండర్డ్ పెయింట్ అయిల్ అండ్ కలర్ కంపెనీ (ప్రైవేట్ లిమిటెడ్) డైరెక్టర్. బిజినెస్ ఎగ్జిక్యూటివ్.
7. శ్రీ విశ్వనాథ్ హామన్ అనటి, అమినాబిల్లా. చైల్‌పార్టీ, బొంబాయి 37.

సోల్ అండర్ రైటర్లు:

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్. సెంట్రల్ బ్యాంకు బిల్డింగ్సు, మహాత్మాగాంధి రోడ్డు, బొంబాయి 1

బ్యాంకర్లు:

1. ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్, మహాత్మాగాంధి రోడ్డు బొంబాయి 1
2. ది యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు లిమిటెడ్ డాక్టర్ డి. నారోజి రోడ్డు. బొంబాయి 1.
3. ది యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ తెరె అండ్ 0 ఆపోల్లో స్ట్రీట్. బొంబాయి 1.
4. ది తమరన్ బ్యాంకు లిమిటెడ్, ఇస్మాయిల్ బిల్డింగ్, డాక్టర్ డి. నారోజి రోడ్డు, బొంబాయి 1

బ్రోకర్లు:

1. మెసర్స్ దేవకరన్‌నంజీ అండ్ కంపెనీ. — దేవకరన్ నంజి బిల్డింగ్, హార్నిమాన్ సర్కిల్. బొంబాయి 1.
2. మెసర్స్ మహాదేవయ్య బ్రదర్స్ స్టాక్ ఎక్స్ఛేంజి ఓల్డు బిల్డింగ్, బొంబాయి 1
3. మెసర్స్ పావక్ డి కేరతాలా. — ఒల్డ్ పేరే బజార్, దలాల్ స్ట్రీట్ బొంబాయి 1.
4. మెసర్స్ వి ఆర్. సుబ్రమణ్యం. — 70 ఎ నాక్ ఎక్స్ఛేంజి బిల్డింగ్, బొంబాయి 1.
5. మెసర్స్‌బిమన్‌లాల్ లాల్‌భాయ్2286, మానెక్‌చౌక్,అహమ్మదాబాద్ భాయి.
6. మెసర్స్ ఎమ్. సంజన్నయ్య 181 కావల్రీ రోడ్, బెంగుళూరు. జాగీర్దార్.
7. మెసర్స్ పి. ఎస్. భాంబెత అండ్ కంపెనీ. — ఎమ్ - 45 కన్నాట్ సర్కస్, న్యూఢిల్లీ,
8 మెసర్స్ మునిలాల్ టి మెహతా 8- లయన్స్ రేంజ్, కలకత్తా.

న్యాయ సలహాదార్లు:

మెసర్స్ జామ్‌షెడ్జీ రుస్తోంజీ అండ్ దేవిదాస్ క్లిపెంట్ భాంబర్స్ టామండ్ లన్, బొంబాయి 1.

ఆడిటర్లు:

మెసర్స్ ఎస్. ఆర్ దేశాయ్ అండ్ కంపెని ఛార్టర్డ్ అకౌంటెంట్స్ దేవకరన్ ఇన్సూరెన్సు బిల్డింగ్, 10 హెూమ్జీ స్ట్రీటు, బొంబాయి 1 మెసర్స్ బాల్సికర్ అండ్ దేశాయ్ ఛార్టర్ అకౌంటెంట్స్, 11 నోబుల్ ఛాంబర్స్, పాల్కిఖజార్ స్ట్రీటు, బొంబాయి 1.

రిజిస్టర్డ్ ఆఫీసు:

ఫిదాఅలి బిల్డింగ్, 18, ప్రిన్సెప్‌స్ట్రీటు, బొంబాయి. 2

కంపెనీ లక్ష్యాలు

మెమొరాండం ఆఫ్ అసోసియేషన్‌లో ఉదహరించిన ప్రయోజనాల సాధన నిమిత్తము ఉత్తమశ్రేణి ప్రింటింగ్, రైటింగ్ పేపరును పాలీనా 2,400 టన్నులు ఉత్పత్తి చేయగల కాగితంగుజ్జు కాగితం కర్మాగారాన్ని స్థాపించే నిమిత్తమూ ఈ కంపెని 23-9-1959న ఇన్‌కార్పరేటు చేయబడింది.

అవకాశాలు

భారత దేశంలో ప్రత్యేక తరగతి ప్రింటింగ్, రైటింగ్ పేపర్ గిరాకి విపరీతంగానే వుంది. గిరాకి ఇంకా పెరుగుతూ వున్నది. ప్రత్యేకావసరాల నిమిత్తం పెదపెద వినిమయదారులు కొరకు ఉత్తమశ్రేణి ప్రింటింగ్, రైటింగ పేపర్‌ను ఉత్పత్తి చేయడం లాభదాయకంగా దేశంలోని పెద కాగితం మిల్లుల యజమానులు భావించడం లేదు. విద్యుచ్ఛక్తి పరిశ్రమ అటువంటి తదితరపరిశ్రమలలో "ఎమ్ టి క్రాఫ్" కాగితాన్ని బంగీలుకట్టే నిమిత్తం విరివిగా వాడుతున్నారు. ప్రింటింగ్, రైటింగ్, ఎమ్ టి క్రాఫ్ పేపరులకు వున్న గిరాకిని ప్రస్తుతం వాటి కొరతను గణనలోకి తీసుకుని సాలీనా 2.400 టన్నుల కాగితాన్ని ఉత్పత్తి చేయగలిన మిల్లుకు ప్రభుత్వం లైసెన్సు ఇచ్చింది.

నలం, ముడి పదార్థాలు, విద్యుచ్ఛక్తి, నీటిసరఫరా

మిల్లును భాపోలీలో స్థాపిస్తారు. కొలాబా జిల్లాలోని పన్వేల్‌గావ్. భాపోలీలో 40 వేల వదరపు గజాలను మహారాష్ట్ర ప్రభుత్వాన్నుంచి స్వాధీనం చేసుకున్నారు. కాగితంగుజ్జు, కాగితంమిల్లు స్థాపనకు ఈ ప్రాంతం ఎంతైనా అనువుగా వుంది. భాపోలీ రైల్వేస్టేషన్, బొంబాయి-పూనా రాష్ట్రరహదారులమధ్య ఈ ప్రాంతం వుంది జీవనది పాటలగంగ ఈ ప్రాంతంచుట్టూతా ప్రవహిస్తున్నది. భాపోలి విద్యుచ్ఛక్తి కేంద్రంకూడా దగ్గరలోనే వున్నది. అందువలన వలసినంత విద్యుచ్ఛక్తి లభ్యమవుతుంది.

ఉత్తమశ్రేణి తుక్కుకాగితం, అల్లిక దారంతుక్కు, గుడపీలికలు మొదట కావలసిన ముడిపదార్థాలు బొంబాయి, పూనా ప్రాంతాలలో వున్న పారిశ్రామిక సంస్థలనుండి ఈ ముడిపదార్థాలు పుష్కలంగా సరఫరా అవుతాయి.

యంత్రాలు, ఉత్పత్తి పనుల ప్రారంభం

కాగితం మిల్లుకు కావలసిన పరికరాలు బ్రిటన్‌లో తయారయినవి కావడమూ విడిభాగాలనూ అమర్చడమూ జరిగిపోయింది. ఈ రకం మిల్లు ఉత్తమశ్రేణి మిల్లుగా పరిగణన పొందింది. స్వదేశీ ముడి పదార్థాలను ఉపయోగించి గుజ్జును ఉత్పత్తి చేయగల యంత్రాన్ని కొనడానికి ఆర్డర్ ఇచ్చి నట్లయితే ఈ యంత్ర నిర్మాణమూ, విడిభాగాల అమరిక త్వరలోనే ప్రారంభమై 1965 ప్రథమభాగంలో పూర్తవుతాయి. 1962లో పేపర్ మిల్లులో ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

లాభాలు

అగంతుక పరిస్థితులేర్పడితతప్ప ఉత్పత్తి ప్రారంభమైన అనతి కాలంలోనే కంపెనీ వాటాదార్లకు డివిడెండ్లు ఇచ్చేంతగా లాభాలు రాగలవని డైరెక్టర్లు భావిస్తున్నారు.

కేంద్రంనుంచి సాంకేతిక సహాయం

సాంకేతిక సహాయం అందజేసే నిమిత్తం పేపర్‌మిల్లు నిర్వహణ తదితర అంశాలపై సలహాలనిచ్చే నిమిత్తం శ్రీ బి జి పర్పీ మాన్యుఫాక్చరర్స్ వారితో కంపెనీ ఒక ఒప్పందం కుదుర్చుకొంది.

పెట్టుబడి వ్యయం

పేపర్ మిల్లుకు కావలసిన పెట్టుబడి వివరాలు:

స్థలం, భవనాలు, గోదాములు	రు. 5 60,000
యంత్రాలు	రు. 8,60.000
నిర్మాణం పనులు	రు. 50,000
నీటిని నిల్వచేసే తొంపుల నిర్మాణం, శుద్ధిచేసే పరికరాల్తో, బావులు	రు. 1,00,000
బాయిలర్ వంపులు	రు. 60,000
విద్యుచ్ఛక్తి కర్మాగారాలు	రు. 1,35 000
ముడిపదార్థాలు, రసాయనిక పదార్థాలు	రు. 2 50,000
రవాణా వాహనాలు	రు. 55.000
కమిషన్ అండర్‌రైట్ చేయడానికి, బ్రోకర్లకు ఇచ్చేందుకు అదిలో అయ్యే ఖర్చులు	రు. 1,00,000
వర్కింగ్ పెట్టుబడి	రు. 3,40 000
మొత్తం	రు. 25,00,000

నిధుల సమీకరణ మార్గాలు

1. సబ్‌స్క్రైబ్ అండ్ పైడప్ పెట్టుబడి	రు. 3 40,500
2. డైరెక్టర్లువారి బంధువులు సబ్‌స్క్రైబ్ చేయడానికి అంగీకరించిన ఈక్విటీ వాటాలు	రు. 9,34 500
3 ప్రజలు సబ్‌స్క్రైబ్ చేసే ఈక్విటీ వాటాలు	రు. 12,25,000
మొత్తం	రు. 25,00,000

కనీస చందాలు

కనీస సబ్‌స్క్రిప్షన్ రు. 12.25 000. అనంతరం డైరెక్టర్లు వాటాలను కేటాయిస్తారు.

బ్రోకర్లకు కమిషన్

డైరెక్టర్లు వారి మిత్రులు ఇవ్వడానికి అంగీకరించిన పెట్టుబడి పెద కమిషన్ కాని, బ్రోకరేజి కాని వుండదు పైనుదహరించిన 12.250 ఈక్విటీ వాటాలపైన వాటి నామినల్ విలువపైన 2 1/2 శాతం చొప్పున అండర్ రైటర్‌లకు కమిషన్ ఇస్తారు. పై వాటాల విలువపెద 1 శాతం బ్రోకరేజి ఇస్తారు. ఇదే ప్రాతిపదికపైన బ్రోకరేజిని అండర్ రైటర్లకు ఇస్తారు.

డైరెక్టరకు ప్రతిఫలం

1961 మే 24 తేదీ గల ఒప్పందంలోని అంశాల ప్రకారం శ్రీ ఫిదా హుస్సేన్ అబులా భాయి (మేనేజింగ్ డైరెక్టర్)కి ప్రతిఫలం ఇస్తారు

డైరెక్టర మండలి సమావేశాలకు హాజరయ్యేందుకూ, అందు నిమిత్తం అయ్యే ప్రయాణం తదితర ఖర్చులకూ డైరెక్టర్లకు ప్రతిఫలం అందుతుంది కంపెనీ తరపున నిర్వర్తించే తదితర అదనపు బాధ్యతలకు కూడా ప్రతిఫలం అందుతుంది.

పత్రాల తనిఖీ

ప్రాస్పెక్టస్ ప్రతులు. తదితర పత్రాల ప్రతులు కంపెనీ వారి రిజిస్టర్ కార్యాలయంలో ఉదయం 11-30 గంటల నుంచి సాయంత్రం 2-30 గంటల వరకూ తనిఖీ చేయవచ్చు.

వాటాల నిమిత్తం దరఖాస్తులు

సబ్‌స్క్రిప్షన్ జాబితా ముగింపు తేదీలోపల పస్యంగా పూర్తి చేయబడిన దరఖాస్తులను చెల్లించవలసిన మొత్తాలను కంపెనీ వారి బ్యాంకర్లకు కాని బొంబాయిలో వున్న కంపెనీ బ్రాంచీలలోకాని లేక దరఖాస్తులో పేర్కొన్న కంపెనీ వారి ప్రధాన కేంద్రాలలో కాని సమర్పించాలి.

ప్రాస్పెక్టస్, దరఖాస్తులు

దరఖాస్తులలోని మూడవల విభాగంలో పేర్కొన్న బ్రోకర వద్ద నుంచి కాని బ్యాంకర్లవద్ద నుంచి కాని, అండర్ రైటర వద్ద నుంచి కాని, అండర్ రైటర్ల ప్రధాన కేంద్రం వద్ద నుంచి కాని, వారి బ్రాంచీల వద్ద నుంచి కాని కంపెనీవారి బ్యాంకర్ల వద్ద నుంచి కాని, కంపెనీ వారి బ్రోకర్ల వద్ద నుంచి కాని ప్రాస్పెక్టస్ ప్రతులను, దరఖాస్తులను తీసుకోవచ్చును.

Printed and published by K. R. Nandagopal, L.M.E.E. for Proprietors at the "Deccan Chronicle Press", 36, Sarojini Devi Road, Secunderabad and printed by K R. Pattabiram, B.A.